


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 8 ఫిబ్రవరి 2026 17 పేజీలు



# మున్సిపల్ పోరులో వరదలై పారుతున్న మద్యం




- మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లకు మద్యం చూపి మచ్చిక
- ఎక్కడ చూసిన యదేచ్ఛగా మద్యం పంపకాలు
- ఇదే అదునుగా నాసిరకమైన మద్యం విక్రయాలు, జనాల అరోగ్యానికి ముప్పు
- చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న ఎక్సైజ్ శాఖ...

**సూర్య కోరుట్ల**

ఇప్పుడు కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ చూసినా ప్రచార హోరు ఏ విధంగా సాగుతుందో, ఓటర్లను లోబట్టుకోవడం కోసం మద్యం ఏరులై పారుతుంది. రోజుకు లక్షల్లో మద్యం చేతులు మారుతున్నాయి, పోలింగ్ వరకు ఓటర్లను మత్తులో చిత్తు చేసి తమవైపుకి లాక్కోవాలని పోటీ చేసిన అభ్యర్థులు తహతహలాడుతున్నారు దీంతో క్వాటర్, బీరు, ఫుల్ బాటిల్, ఆఫ్ బాటిల్ ఇలా తేడాలేకుండా ఎవరికి నచ్చిన బ్రాండ్ వాళ్లకిచ్చి ఓటర్లు తమవైపే ఉన్నారని ధీమాగా ఉన్నారు అభ్యర్థులు, సందంట్లో సడెమియా అన్నట్టు నకీలిమద్యం కూడా పెద్ద ఎత్తున సరఫరా అవుతుందని అవి సేవించిన వ్యక్తులు చెపుతున్నారు.గతంలో తాగితే వచ్చే రుచి రావటంలేదని,ఏదో నీళ్లలా ఉన్నట్టు వస్తుందని వాపోతున్నారు.వచ్చేది ఉచితంగానే కాబట్టి తల పగలగొట్టుకోవటం కోసం ఏ బండైతే ఏంటి అన్నట్టు చెప్పలేకా , ఒప్పుకోకా మద్యం ప్రియులు మందేసి చిందేస్తున్నారు..



2లో..

## కార్పొరేషన్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు కోరిన మంత్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి (వివరాలు లోపలి పేజిల్లో)

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి

- ఉగాది తర్వాత ఇందిరమ్మ ఇల్లు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

సూర్య, హుజురాబాద్ (వివరాలు లోపలి పేజిల్లో)

## అభివృద్ధి అనేది రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు

- ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటీ చెప్పాలి
- పార్టీ కోసం పని చేసిన వారికి అండగా ఉంటా
- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

సూర్య, రాయికల్ (వివరాలు లోపలి పేజిల్లో)

## ట్రిపుల్ తలాఖ్‌పై ఓవైసీ సమాధానం చెప్పాలి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ముస్లిం మహిళల సమస్యలపై ఓవైసీ ఎన్నడైనా మాట్లాడారా?
- పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే...మీ మెడలోని బంగారాన్ని కూడా కొట్టేస్తారు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలకు మేలు జరిగిందా లేదా అనే విషయంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ స్పష్టత ఇవ్వాలని కేంద్ర హోంశాఖ (మిగతా 2లో)



## బీజేపీ..బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే

- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**సూర్య కోరుట్ల**

బీజేపీ లేదా బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆ ఓటు చెత్తబుట్టలో వేసినట్లేనని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కోరుట్ల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు కార్నర్ మీటింగ్స్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతుందని (మిగతా 2లో)

# మున్సిపల్ పోరులో వరదలై పారుతున్న మద్యం

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల హడావిడి మొదలైంది దీనికి అనుగుణంగా ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓవైపు ప్రచార హోరు కొనసాగిస్తూనే, మరోవైపు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇంటింటికి వెళ్లి మహిళలను అభ్యర్థి,లేక అభ్యర్థి భార్య ప్రచారం నిర్వహిస్తుండగా, మగవాళ్లకు మందును ఎరగావేసి మత్తులోకి దించుతున్నారు.

**- లక్షల్లో మద్యం సరఫరా -**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**

కోరుట్ల పట్టణంలో మొత్తం 33 వార్డులు ఉన్నాయి, ఒక్కొక్క వాడలో ప్రధాన పార్టీలతోపాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా పోటీ చేస్తున్నారు సగటున ఒక వార్డుకు ఆరుగురు చొప్పున ఎన్నికల బరిలో ఉన్నారు, ప్రతి అభ్యర్థి ఉదయం నుండి సాయంత్రం రాత్రి వరకు మద్యాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఓటర్లకు అప్పచెబుతున్నారు, చిన్న బ్రాండ్ నుండి పెద్ద బ్రాండ్ వరకు విస్కీ బీర్లు దీంతోపాటు వైన్, అలాగే చీప్ లిక్కర్, అవసరమైన చోట గుడుంబా కూడా ఇస్తున్నారు, దీనిని తీసుకున్న ఓటర్లు రోజంతా మద్యంలోనే తేలిగాడుతున్నారు, ఇంత తంతు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి...




**- మహారాష్ట్ర నుండి కోరుట్ల వరకు...**

తెలంగాణలో కాకుండా మహారాష్ట్రలో మద్యం ధరలు తక్కువగా ఉంటాయి దీంతో బాదనకుర్తి నుండి ఖానాపూర్ బైంసా వరకు వెళ్లి అక్కడనుండి మధ్యాన్ని తీసుకొచ్చి పెద్ద ఎత్తున సరఫరా చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, పెద్ద ఎత్తున మద్యం సరఫరా చేయడంతో అందులో నకిలీ మద్యం కూడా సరఫరా అవుతుంది, అసలు ఎన్నికలు ఇచ్చేది ఉచితంగా కాబట్టి తీసుకున్న వారు ఎవరు కూడా దీని గురించి మాట్లాడే అవకాశం లేదని ఉద్దేశంతో నాసిరకమైన మద్యాన్ని పెద్ద ఎత్తున అమ్ముతున్నారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**- నాసిరకమైన మద్యం తో ప్రజల ఆరోగ్యానికి ముప్పు....**

కోరుట్ల పట్టణంలో ప్రతి వార్డులో ఈ నాసిరకమైన మందు సరఫరా జరుగుతున్నట్లు ప్రాధామికంగా తెలిసింది దీంతో దీన్ని సేవించిన మద్యం ప్రియుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. పెద్ద పెద్ద బ్రాండు స్టిక్కర్లతో నిజంగానే పోలివున్న మద్యం పార్టీలను చూసి మద్యం ప్రియులు సేవిస్తున్నప్పటికీ నాసిరకమైన మద్యం ఉండడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు జరుగుతుందనేది సత్యం...

**- అంతా గపుచుప్....**

మున్సిపల్ ఎన్నికల్లో ఇంత పెద్ద మొత్తంలో లక్షల విలువ చేసే మద్యం సరఫరా జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నిరీత్నట్లు వ్యవహరిస్తున్నారు, బహిరంగనే మద్యం బాటిళ్లు సరఫరా జరుగుతున్నప్పటికీ ఎక్కడ ఒక చోట కూడా పట్టుకున్న దాఖలాలు కనిపించలేదు, అసలు ఎక్సైజ్ అధికారులు ఇతర అధికారులు ఎవరు కూడా ఆటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటివరకు కోరుట్ల పట్టణంలో దాదాపుగా కోట్లల్లో మద్యం సరఫరా జరిగినట్లు అంచనాలు ఉన్నాయి. ఇకనైనా మద్యం నియంత్రించి నాసికమైన మద్యాన్ని పట్టుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని ప్రజలు కోరుతున్నారు.

# 30వ వార్డులో దూసుకుపోతున్న రొంటాల సుహాసిని

**- ప్రజాభిమానంతో గెలుపు బాట పట్టిన సుహాసిని**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 30వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రొంటాల సుహాసిని అందరిని కలుపుకొని ప్రచారంలో దూసుకుపోతుంది. కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన విద్యావంతురాలు అయిన సుహాసిని చిన్న, పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా మాట్లాడుతూ అన్ని విషయాలు సమగ్రంగా తెలుసుకుంటూ తాను ప్రజలకి ఏం చేస్తానో ప్రజలకు ఏం కావాలో చెప్తూ ముందుకు సాగుతుంది. సుహాసిని అభ్యర్థిత్వం ఖరారు అయిన తర్వాత కొంత మంది ఆమె రాజకీయాలకు కొత్త కథ ఎలా అన్న ప్రశ్నలు వేసుకున్నారు. కానీ ఆమె రాజకీయాల్లోకి కొత్త అయినప్పటికి విద్యావంతురాలు కావడంతో అందరిని కలుపుకొని పోతూ అందరిని గౌరవిస్తూ ముందుకు సాగుతూ ఉండడంతో ఔరా..! సుహాసిని అని అనుకుంటున్నారు. సేవ చేయాలనే భావం ఉండటం తప్ప రాజకీయాల్లో కొత్త, పాత అనేది ఉండదని సుహాసిని ప్రవర్తనతో ప్రజలు గుర్తించారు. ప్రజా మద్దతుతో పాత నాయకులను సీనియర్ నాయకులను కలుపుకుంటూ, యువతి, యువకులను తన వెంట తీసుకొని వెళ్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రచారాన్ని ఉధృతం చేయడంతో ప్రజల్లో సుహాసిని పట్ల గెలుస్తుందని అభిప్రాయం పడింది. సర్వేలో కూడా సుహాసిని విజయం ఖాయమని రావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆనంద పడుతున్నారు.

# "ఒక్కసారిఆశీర్వదించి" అవకాశం ఇవ్వండి.. "అభివృద్ధి" చేసి చూపిస్తా.. .

**-ప్రచారంలో దూసుకు వెలుతున్న51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎడమ విద్యాసాగర్ రెడ్డి..**

**సూర్య కరీంనగర్..**

"ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం"ఇవ్వండి "అభివృద్ధి" చేసి చూపిస్తా అని కరీంనగర్ నగర పాలక సంస్థ 51వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళ అభ్యర్థిఎడమ విద్యాసాగర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శనివారం ఈ సందర్భంగా ఎడమ విద్యా సాగర్ రెడ్డి ప్రజలను ఓటర్లను ఉద్దేశించిమాట్లాడుతూ 51వ డివిజన్లో ఉన్న కాలనీలలో విద్యుత్తు డ్రైనేజీలు ప్రతి ఇంటికి మంచినీరు సౌకర్యం సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు51వ డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు.. ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ పేదలందరికీ అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్లోని సమస్యలన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుంటానని హామీ ఇచ్చారు. కాలనీలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజు ఉదయం ప్రజల వద్దకే పాలన కార్యక్రమం చేపడతానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్క ఓటరు అధికార కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని51వ డివిజన్ అభ్యర్థి నైనా తనను (ఎడమ విద్యా సాగర్ రెడ్డి)ని గెలిపించాలని అభ్యర్థించారు.




## ట్రిపుల్ తలాఖ్‌పై ఓవైసీ సమాధానం చెప్పాలి

**(మొదటి పేజి తరువాయి)**

సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నగరంలోని బుట్టి రాజారాం కాలనీలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ తలాఖ్ రద్దుకు ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలుఅనుకూలమా వ్యతిరేకమా ప్రజలకు చెప్పాలని సవాల్ విసిరారు. ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసి ముస్లిం మహిళలకు భరోసా కల్పించిన పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 25, 26, 27 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు కటకం లోకేశ్, డాక్టర్ పుల్లెల పవన్, లిలితంబాల నవ్యశ్రీ (చాడ ఆనంద్ సతీమణి)లిలిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో ఆదర్శనగర్ నుంచి కోర్టు చౌరస్తా వరకు ప్రధాన రహదారి నిర్మాణం, తేజ స్కూల్ రోడ్డు, సుభాష్ నగర్ ప్రాంతాల్లో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. సుభాష్ నగర్ ప్రభుత్వ పాఠశాలను రూ.కోటితో మోడల్ స్కూల్‌గా మార్చి డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.25వ డివిజన్‌లో కమ్యూనిటీ హాల్‌లు, ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు, మిగిలిన రోడ్లు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ సమస్యలను బీజేపీ మేయర్ గెలిస్తే త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధిని వేగవంతం చేస్తామని చెప్పారు.బీజేపీ అభ్యర్థులు ప్రజలకు సేవ చేసే గుణవంతులని, ఎన్నికల్లో ఆలోచించి కమలం గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## బీజేపీ..బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే చెత్తబుట్టలో వేసినట్లే

**(మొదటి పేజి తరువాయి)**

ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసి, 3 కోట్ల 17 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే 70 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి ఇటీవలే రూ.18.70 కోట్ల నిధులు మంజూరు చేసి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేపట్టామని చెప్పారు. కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువచ్చే బాధ్యత తనదేనన్నారు.అనంతరం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని నిధులు సమకూరుస్తామన్నారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు చేసిన కృషి వల్లేనని, గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కాలంలో 4,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## కత్తితో గొంతు కోసి గొడ్డలితో నరికి భార్యను దారుణంగా హత్య చేసిన భర్త

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్‌లో శనివారం తెల్లవారుజామున భార్య ఆధారవేణి సత్తవ్వ (45)అనే మహిళను తన భర్త మల్లయ్య అతి కిరాతకంగా కత్తితో గొంతు కోసి, గొడ్డలితో నరికి హత్య చేసాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో నిందితుడు ఈ హత్యకు పాల్పడ్డట్టు తెలుస్తోంది. కొంతకాలంగా భార్యాభర్తలకు కుటుంబ కలహాలు ఉండటంతో పాటు భార్యపై అనుమానం పెంచుకున్న మల్లయ్య ఈ దారుణానికి పాల్పడ్డాడు. సంఘటనా స్థలాన్ని జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్ పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు. నిందితుడు మల్లయ్య పరారీలో ఉన్నాడని త్వరలోనే నిందితున్ని అరెస్ట్ చేస్తామని వివరించారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 8 ఫిబ్రవరి 2026



## అంతర్గత సర్వేలో ముందంజలో గజ్జల జగన్

### - 16వ వార్డులో అభివృద్ధి లక్ష్యమని హామీ

**సూర్య సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని 16వ వార్డులో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీ బిజెపికి చెందిన గజ్జల జగన్ ముందంజలో ఉన్నట్టు సమాచారం. ప్రచార సభలకు వస్తున్న జన సందోహం, ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం కూడా ఈ సంకేతాలను మరింత బలపరుస్తున్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న గజ్జల జగన్ వార్డు అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడిని కాదు, వార్డులోనే 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక వసతుల మెరుగుదల ప్రజలకు అవసరమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలు కమలం గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరుతూ గజ్జల జగన్ విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.








## రెండవ వార్డును అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా...

### - ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్ అభ్యర్థి వేముల రాములు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి శాంతినగర్ రెండవ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి వేముల రాములు కోరారు.సిరిసిల్ల పట్టణం శాంతినగర్ రెండవ వార్డ్ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రెండవ వార్డ్ లో ఉన్నటువంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని, శ్రీనగర్ కాలనీ వరద సమస్యను పూర్తిస్థాయిలో నిర్మూలిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే రెండో వార్డును అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్ది సిరిసిల్ల పట్టణంలోనే ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతానని వారు హామీ ఇచ్చారు.సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు ఆధ్వర్యంలో వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానని,ప్రతిరోజు వార్డు ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరిస్తానని,వార్డులోని సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణానికి,పారిశుద్ధ్యన్ని పరిష్కరిస్తానని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సిరిసిల్లాను అభివృద్ధి పరిచారని అదే లక్ష్యంతో శాంతినగర్ రెండో వార్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు.ప్రతి ఒక్క ఓటరు బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వేముల రాములు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చెబుతా

### - ప్రచారంలో దూసుకెళ్తున్న 22వ వార్డు అభ్యర్థి లైశెట్టి లావణ్య సంతోష్

### - కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన

**సూర్య వేములవాడ**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అవార్డు కౌన్సిలర్ అభ్యర్థిని లైశెట్టి లావణ్య సంతోష్ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు వార్డు మహిళలు ఘన స్వాగతం పలికారు. బొట్టుపెట్టి ఆశీర్వచనాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలతో, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.






## ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి...

### - అభివృద్ధి చేసి చూపిస్తా - దుమాల శ్రీకాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**

పురపాలక సంస్థ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని సిరిసిల్ల పట్టణంలోని రెండవ,14వ వార్డులలో భారతీయ జనతా పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసింది ఈ సందర్భంగా రెండవ వార్డు అభ్యర్థి దుమాల శ్రీకాంత్ 14వ వార్డు,అభ్యర్థి పోకల భవానిలు ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ వారి సమస్యలను అవసరాలను అడిగి తెలుసుకున్నా రు.కేంద్ర ప్రభుత్వ సహ కారంతో సిరిసిల్ల పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.స్థానిక శాంతినగర్ వార్డులోని 2,14 వార్డులలో రోడ్లు,డ్రైనేజీ, తాగునీటి సరఫరా,వీధి దీపాలు,పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులపై బిజెపి ప్రత్యేక దృష్టి పెట్టిందని వారు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వ నిధులను తీసుకువచ్చి శాంతినగర్‌ను అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. శాంతినగర్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పారదర్శక పాలన అందించడమే బిజెపి లక్ష్యమని, శాంతినగర్ ప్రజలు తమకు అండగా నిలచి ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్ర మంలో వార్డు ప్రజలు,కార్యకర్తలు పాల్గొన్నారు.






## నేత కార్మికులను రోడ్డున పడేసిన కాంగ్రెస్‌కి గుణపాఠం చెప్పాలి

### - బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**సూర్య సిరిసిల్ల టౌన్**


సిరిసిల్ల నేత కార్మికులను రోడ్డున పడేసిన కాంగ్రెస్ పార్టీకి ఈ మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో పలువురు బిఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ సమక్షంలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సిరిసిల్లను అన్ని రంగాలలో అభివృద్ధి పరచామని ఇంకా మిగిలిపోయిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.ఇచ్చిన హామీలను ఎగ్గొట్టడానికి తప్పుడు కేసులు బనాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నాడని అన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలనే ప్రస్తుతం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నాడని ఏ ఒక్క కొత్త పథకం అమల్లోకి తీసుకురాలేదని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునే దిశగా బతుకమ్మ చీరల పథకాన్ని తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందని ప్రస్తుత రేవంత్ రెడ్డి పథకాలకి తూట్లు పొడిచి తిరిగి పద్మశాలీలను రోడ్డున పడేసేటట్లు చేస్తున్నాడని అన్నారు.ఇందిరా మహిళ శక్తి కింద ఇస్తామన్న చీరలు ఇప్పటికి వరకు ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే మాటలకు నమ్మి మోసపోకుండా మన సిరిసిల్లను కంటికి రెప్పలా కాపాడుతున్న తనను నమ్మి టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.టిఆర్ఎస్ అభ్యర్థుల ఓటు వేయడం అంటే కేటీఆర్,కేసీఆర్ లకు వేసినట్లేనని అన్నారు. 90% సిరిసిల్లాలో పనులు పూర్తి చేశానని ఇంకా పది శాతం మిగిలిపోయాయని వాటిని రానున్న రోజుల్లో పూర్తి చేస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు.



## కొదురుపాకలో బస్టాండ్ కోసం స్థలం పరిశీలన ఆర్ఎం రాజు

**సూర్య బోయినపల్లి**

కొదురుపాక ప్రజలు ఎంతగానో, ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న బస్టాండ్ బస్ స్టాప్ సంబంధించి సమస్య పైనా ఆర్టీసీ ఆర్ఎం రాజు. కొదురుపాక శనివారం సందర్శించడం జరిగింది. కొదురుపాక సర్పంచ్ డాక్టర్ కత్తెరపాక మంజుల సుధాకర్ ఆధ్వర్యంలో నేడు పాలకవర్గం డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఇక్కడ బస్టాండ్ నిర్మాణానికి సంబంధించి పరిశీలించారు. గతవారం కొదురుపాక బస్టాండ్ నిర్మాణం బస్టాప్ పైన రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌ని సర్పంచ్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం ఇవ్వగా, సానుకూలంగా స్పందించి ఆర్ఎం,మంత్రికి రేఫర్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత ఆర్ఎం లెటర్ ఇవ్వడంతో సానుకూలంగా స్పందించిన ఆర్ఎం నేడు కోదురుపాక గ్రామాన్ని సందర్శించి బస్టాండ్ నిర్మాణానికి సంబంధించిన అనుకూలతను పరిశీలించడం జరిగింది. ఆర్ఎం సూచన మేరకు పాలకవర్గం కు సంబంధించిన నిర్ణయం తీసుకోవడం జరిగిందని సర్పంచ్ డా. కత్తెరపాక మంజుల సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గోపాల్, వార్డు సభ్యులు సిద్ధాంతి దీక్షిత్, బలాగోని శ్రీనివాస్, సుద్దాల వేణు, అన్నదాత నారాయణ, గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బండి శ్రీనివాస్, కత్తెరపాక సుధాకర్, మైలారం శ్రీనివాస్, బాలగోని వెంకటేష్, బాలగోని అనిల్, రంగారావు, పందుల వెంకటేష్, కత్తెరపాక మని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి... అభివృద్ధి చేస్తా...

### - 11వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొమిరెడ్డి లింగ రెడ్డి



**సూర్య మెట్‌పల్లి**

ఎన్నో ఏళ్ళుగా మీలో ఒక్కడిగా ఉంటున్నా. వార్డు ప్రజలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉండే వాడిని. ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిండు మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని మెట్‌పల్లి 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమిరెడ్డి లింగ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం ఆయన వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. ఓటర్లను అప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంకట్రావ్ పేట గ్రామంగా ఉన్న సమయంలో సర్పంచ్ పని చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేశానన్నారు. నిత్యం మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని, సమస్యలపై అవగాహన ఉన్నవాడినన్నారు. ప్రభుత్వ సహకారంతో ఈ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. వార్డులో పారిశుధ్యం, మంచినీరు, సీసీ రోడ్డు, మురికి కాలువలు, వీధి దీపాలు, సంక్షేమ పథకాల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.



## ఆశీర్వదించండి... అభివృద్ధి చేసి చూపుతా...

### - ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ 24 వార్డు అభ్యర్థిని ప్రవళిక గణేష్

### - మంగళహారతులు పట్టిన ఆడబిడ్డలు - హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రార్థన



**సూర్య మెట్‌పల్లి**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మెట్‌పల్లి 24వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ద్యావనపెల్లి ప్రవళిక గణేష్ శనివారం వరంగల్ మేయర్ గుండు సుధ రాణి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు వార్డు మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. బొట్టు పెట్టి ఆశీర్వచనాలు అందజేస్తూ, హస్తం గుర్తుకు ఓటేసి బంపర్ మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలు, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రవళిక గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను వివరిస్తూ, ముఖ్యంగా మహిళలు, పేదలు, కార్మిక వర్గాలకు అందుతున్న ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. మహిళల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన లక్ష్యమనిస్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

### - కలెక్టర్ బి సత్య ప్రసాద్



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ చైర్మన్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు 28-02-2026 తో ముగియనున్నందున అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సమాచార, ప్రజాసంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపించాలని సూచించారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిల జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డు కోసం ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ తేదీ 09-02-2026 నుంచి ప్రారంభం అవుతుందని అలాగే అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## మల్లన్న జాతర మహోత్సవానికి ఆహ్వానం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని మారేడుపల్లిలో జరిగే మల్లన్న జాతర మహోత్సవానికి రావలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డిని శనివారం రోజున గ్రామ సర్పంచ్ బాలసాని శారద మల్లేశం, యాదవ సంఘం సభ్యులు కలిసి త్వరలో జరిగే మల్లన్న జాతర మహోత్సవానికి రావలసిందిగా ఆహ్వాన పత్రిక అందించారు.

## ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తా...

### - 11వ వార్డు స్వత్రంత కౌన్సిలర్ అభ్యర్థి రెబ్బాస్ మహేష్



**సూర్య మెట్‌పల్లి**

ఈ నెల 11న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కసారి 11వ వార్డు కౌన్సిలర్‌గా అవకాశం ఇవ్వాలని స్వతంత్ర అభ్యర్థి రెబ్బాస్ మహేష్ ఓటర్లను అభ్యర్థించారు. శనివారం 11వ వార్డు వెంకట్రావుపేట లో ఇంటింటా ప్రచారం చేశారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను ప్రచారం నిర్వహిస్తున్న మహేష్ అభ్యర్థించారు. ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ తనకు ఒక్కసారి కౌన్సిలర్‌గా అవకాశం కల్పిస్తే ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీనీ చ్చారు. 11వ వార్డులో నెలకొన్న సమస్యలన్నింటిని 5 ఏండ్ల కాలపరిమితిలో దశల వారిగా పరిష్కరించి మీ ముందుకు వస్తామని ఓటర్లకు భరోసా కల్పించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, వార్డుకు ప్రత్యేకంగా నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని ప్రజలకు వివ రించారు. ఈ ఎన్నికల్లో ఉంగరం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో దూసుకుపోతున్న కాంగ్రెస్

### - 2, 3 వార్డ్‌లలో కాంగ్రెస్ దే హవా

### - సంతోషి-దినేష్‌లను ఆశీర్వదిస్తున్న వార్డు ప్రజలు

**సూర్య ధర్మపురి**




జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో 2,3 వార్డులలో కాంగ్రెస్ పార్టీదే హవా కొనసాగుతుంది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని 2వ, 3వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు సంగనబట్ల సంతోషి దినేష్, రామన్నలకు మద్దతుగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వార్డుల ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ఈ నెల 11న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## హామీలు నెరవేర్చకుంటే స్వతహాగా తప్పుకుంటా

### - బాండ్ పేపర్ రాసిచ్చి... వినూత్న ప్రచారం నిర్వహిస్తున్న... సుమయ తమస్సుం ముఖీమ్




**సూర్య మెట్‌పల్లి**

వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజలు ఇచ్చిన పదవి నుండి స్వతహాగా తప్పుకుంటానని తన హామీలు బాండ్ పేపర్ పై రాసిచ్చి వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారూ. పట్టణంలోని 12 వార్డు స్వతంత్ర అభ్యర్థి సుమయ తమస్సుం ముఖీమ్.. ఈ మేరకు శనివారం 12 వార్డులో ఒక చేత బాండ్ పేపర్ మరో చేత తన (ఏసీ) గుర్తు కరపత్రం పట్టుకొని తనకు ఓటు వేస్తే వార్డును అభివృద్ధి చేసి చూయిస్తానని హామీ ఇస్తున్నాడు. తాను చేసే అభివృద్ధి అంశాలను బాండ్ పేపర్‌పై రాసి ఓటర్లకు ఇస్తున్నాడు. ఏసీ గుర్తు పై ఓటు వేసి తనను 12 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని గెలిచాక బాండ్ పేపర్ పై రాసిచ్చిన హామీలు నెరవేర్చకున్న మాటపై నిలబడకపోయినా స్వతహాగా తప్పుకుంటా అని హామీ ఇస్తున్నారు. సుమయ తమస్సుం ముఖీమ్.. చేస్తున్న వినూత్న ప్రచారం చూసిన పలువురు ఆశ్చర్యానికి గురవుతున్నారు.

## మున్సిపల్ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### - అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్..




**సూర్య మెట్‌పల్లి**

ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజా గౌడ్ సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో బ్యాలెట్ పేపర్ వెరిఫికేషన్ ను ఆయన పర్యవేక్షించారు బ్యాలెట్ పేపర్ల ముద్రణ, సంఖ్య, నాణ్యతను జాగ్రత్తగా పరిశీలించారు. ఎటువంటి లోపాలు లేకుండా ముందస్తు తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి దశలో ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 8 ఫిబ్రవరి 2026




# అభివృద్ధే కాంగ్రెస్ గుర్తింపు

## - 8వ కాలనీలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రచారం

**సూర్య 8 ఇన్ క్లైయిన్ కాలనీ**





శనివారం రోజున రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ 8వ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను బలపరచడం కోసం 7 డివిజన్ల పరిధిలో ప్రతి డివిజన్‌లో కార్నర్ మీటింగ్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల కాలంలో గోదావరిఖని-రామగుండం ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. ముఖ్యంగా 8వ కాలనీలో నూతన రోడ్లు, స్ట్రీట్ లైట్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,



హైమాస్ లైట్స్, డైలీ మార్కెట్ యార్డ్ నిర్మాణం, అల్లూరు ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్, వాష్‌రూమ్స్ ఏర్పాటు, అన్ని డివిజన్లను కలుపుకునే డ్రైనేజ్ కాలువ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ప్రజలు అభివృద్ధిని గమనించి అధికార కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, 14వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి బత్తిని శ్రీనివాస్,15వ డివిజన్ అభ్యర్థి భగవత్ శంకర్ నాయక్, 16వ డివిజన్ అభ్యర్థి గడ్డం భాగ్యలక్ష్మి తిరుపతి, 17వ డివిజన్ అభ్యర్థి అనుము స్వరూప రాములు, 18వ డివిజన్ అభ్యర్థి దేవనపల్లి చక్రపాణి, 19వ డివిజన్ అభ్యర్థి మారెల్లి సుశీల రాజిరెడ్డి,20వ డివిజన్ అభ్యర్థి బండ రమేష్ రెడ్డి, పార్టీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ జేజేలు పలికారు.









# నోటుకు ఓటును అమ్ముకోవద్దు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు వజ్ర ఆయుధమని, ఓటును నోటు(డబ్బు)కు అమ్ముకోవద్దని జాతీయ మానవ హక్కుల పెద్దపెల్లి జిల్లా కమిటీ అధ్యక్షులు ఎజ్జ రాజయ్య అన్నారు. శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభ్యర్థి ఏ పార్టీ వాడో కాదు ఏ పాటి వాడో చూడాలి అన్న కాళోజి మాటలు గుర్తు చేసుకొని ఓటర్లు నేరరాహిత్యం కలిగి, నీతి, నిజాయితీ, సేవా దృక్పథంతో నిస్వార్థంతో పనిచేసే అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. ఎన్నికల రోజు సెలవు దినం కాదని, అధికారాన్ని ఎవరికి అప్పగించాలో నిర్ణయించే పవిత్ర దినమనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. 'నా ఒక్క ఓటుతో ఏమి మారదు' అనే నిర్లక్ష్యం ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుందన్నారు. ఓటు అమ్ముకోవడం అంటే భవిష్యత్తును అమ్ముకోవడమేనని డబ్బు తీసుకున్న ఓటరు ప్రశ్నించలేడన్నారు. ఎన్నికలు అంటే ప్రజాస్వామ్య పండుగల ఉండాలి కానీ నేడు డబ్బు పండుగలగా మారిపోయాయని వారు వాపోయారు. ఎన్నికల సంఘం కాగితాలకే పరిమితం వల్ల అభ్యర్థులు విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కావున జిల్లాలోని రామగుండం కార్పొరేషన్ పెద్దపెల్లి సుల్తానాబాద్ మంథని మున్సిపాలిటీ ఓటర్లు విజ్ఞతతో ప్రజాస్వామ్య పరిరక్షణకై ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి బాపు రెడ్డి ఎం రాజేష్, ప్రధాన కార్యదర్శి సందెల శ్రీనివాస్‌తో పాటు రాష్ట్ర నాయకులు ఇంజం సాంబశివరావు, జిల్లా నాయకురాలు శ్రీదేవితో పాటు ఇ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

# 17 & 19వ డివిజన్లలో జోరుగా బీజేపీ ఇంటింటి ప్రచారం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

శనివారం రోజున 8వ కాలనీలో 17వ, 19వ డివిజన్లలో భాగంగా బీజేపీ అభ్యర్థులు మూకీరి ద్వారకరాణి రాజన్న, 17వ డివిజన్ పోట్ల అశ్విత రెడ్డి శశాంక్, 19వ డివిజన్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలను కలిసి బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే పార్టీ బీజేపీ అని,అభివృద్ధి సంక్షేమం కోసం బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలు అభ్యర్థులకు సానుకూల స్పందన తెలియజేస్తూ మద్దతు ప్రకటించారు.



# సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి శివలింగమూర్తి మృతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ తూర్పాటి శివలింగమూర్తి శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద మూర్తి ఫోటో స్టూడియాను 1970లో స్థాపించి, స్థానికంగా ఎంతోమందికి ఫోటోగ్రఫిని కళను నేర్పించి, ఎంతోమందికి జీవనోఫాదిని అందించారు. శివలింగమూర్తి దగ్గర ఫోటోగ్రఫీ నేర్చుకున్న వాళ్ళు పలు జిల్లాలో ప్రముఖ ఫోటోగ్రాఫర్స్‌గా స్థిరపడ్డారు. తన ఫోటోగ్రఫీ నైపుణ్యాలతో వ్యక్తిత్వంతో క్రమశిక్షణతో నిబద్ధతతో 50 ఏళ్ల పాటు ఫోటోగ్రఫీ రంగానికి సేవ మరవలేదని రాష్ట్ర, జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు గుర్తు చేసుకున్నారు. అతని మరణం ఫోటోగ్రఫీ రంగానికి తీరనిలోటుని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

## - ఎమ్మెల్యే విజయరమణారావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతుంది. ఆ పార్టీ అభ్యర్థుల గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని 2వ వార్డు (పాస్తాం లక్ష్మి), 8వ వార్డు (ఎరుకల కల్పన), 9వ వార్డు (ఎండీ నాదీమ్), 21వ వార్డు (నుగుల్లా మల్లయ్య) అభ్యర్థులకు మద్దతుగా ఎమ్మెల్యే గడపగడపకూ తిరిగారు. ఈ సందర్భంగా మహిళలు, వృద్ధులు, యువతతో ముచ్చటించి కాంగ్రెస్ పార్టీ 'చేతి గుర్తు'కు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నిర్వహించిన రోడ్డు షోలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గంలో ఊహించని రీతిలో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ఈ అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచుకు ఘనంగా సన్మానం..

**సూర్య జూలపల్లి**



ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన గెలుపొందిన తెలుకుంట గ్రామ సర్పంచు నాంపల్లి సంపత్ కుమార్ ను జూలపల్లి మాజీ సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్ సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాఠకుల అనిల్ మాట్లాడుతూ మండల చరిత్రలో మొట్టమొదటిసారిగా శాలివాహన సామాజిక వర్గం నుండి సర్పంచుగా ఎన్నికైన నాంపల్లి సంపత్ కుమార్ పరిపాలనలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటకు కృషి చేయాలని, గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పాటుపడి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడిశెట్టి శ్రీనివాస్,మహమ్మద్ అంకూస్, పంచాయతీ కార్యదర్శి అనంతుల లచ్చయ్య, తెలుకుంట మాజీ సర్పంచ్ గొడిసెల రవి,కొంజర్ల సంతోష్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ-3 జీఎంను సన్మానించిన రత్నాపూర్ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీ రావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలకు రావడం జరిగింది. పాఠశాల ఆవరణలో మురికి కాలువ నిర్మించాలని నిర్ణయించారు ఈ క్రమంలో ఆయన ఫీల్డ్ విజిట్ చేశారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి ఆధ్వర్యంలో 2వ వార్డులో మురికి కాలువ పూడికతీత తో పాటు ముళ్ల చెట్లు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ చర్యలతో పారిశుధ్య సమస్యలు తగ్గి, గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని సర్పంచ్ తెలిపారు. అలాగే పలువురు గ్రామస్తులు కూడా పాల్గొని శ్రమ దానం చేసి సహకారం అందించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సందెల రేణుక-కుమార్, వార్డు సభ్యులు నేదురీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## పారమిత హెరిటేజ్ స్కూల్‌లో

# అంబరాన్నంటిన "ఎక్సోడస్" వీడ్కోలు సంబరాలు

**సూర్య కరీంనగర్**

స్థానిక కరీంనగర్‌లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము 'ఎక్సోడస్' అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గత పదకొండు సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విద్యార్థులు, కేవలం మార్కుల కోసమే కాకుండా, నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకున్నారని ఆయన కొనియాడారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విలువలనే ఆయుధాలుగా చేసుకుని సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు.సుదీర్ఘ కాలం పాటు ఒకే గొడుగు కింద పెరిగిన విద్యార్థులు, తమ పాఠశాల విద్యాభ్యాసాన్ని ముగించుకుని వెళ్తున్న



తరుణంలో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ ఎదుగుదలకు తోడ్పడిన ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయుల బోధన, వారి మార్గదర్శకత్వం తమ జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతాయని విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, తమ తల్లిదండ్రులకు, విద్యాసంస్థకు




కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఉపాధ్యాయులు వారికి మార్గదర్శనం చేశారు. ఈ వీడ్కోలు వేడుక కేవలం భావోద్వేగాలతోనే కాకుండా, విద్యార్థుల కేరింతలు, నృత్యాలతో సందడిగా సాగింది. తమ సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, హుజురాబాద్**




జిల్లా స్థాయి ప్రతిభ పాటవ పోటీలలో చెందిన విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈనాడు జిల్లాస్థాయి ప్రతిభ పాటవ పోటీలలో చిత్రలేఖనంలో హుజురాబాద్ టెట్రాహెడ్రాన్ స్కూల్ విద్యార్థిని కుక్కముడి అనిత ద్వితీయ బహుమతి పొందింది. కృష్ణవేణి స్కూల్‌కి చెందిన బి.మధు శ్రీ, తృతీయ బహుమతి, క్విజ్ పోటీలో హనీష్ రెడ్డిలు బహుమతులు పొందారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

**సూర్య జమ్మికుంట**




రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో హోర్డింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రజలు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని, మద్యం, డబ్బులు లాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛగా, బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రఫీలతో పాటు పలువురు ఉన్నారు.

## కాంగ్రెస్ ను ఓడిస్తే సంక్షేమ పథకాలు మొదలవుతాయి

**- పాడి శాలిని రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు బుద్ధి చెప్పాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని, అప్పుడే సంక్షేమ పథకాలు మొదలవుతాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని 21, 28వ వార్డులో ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కేసిఆర్ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న సంక్షేమ పథకాల వల్ల హుజురాబాద్ అభివృద్ధి జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు పరచడం లేదని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించడం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 21, 28 వార్డుల అభ్యర్థులు వేముల గోవర్ధన్, దాసి కుమారస్వామి పాల్గొన్నారు.

## వీణవంక వద్ద రోడ్డు ప్రమాదం...

**- ట్రాక్టరును ఢీకొన్న బైక్ - ఒకరికి తీవ్ర గాయాలు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని బ్రిడ్జి సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శ్రీరాములపేట గ్రామానికి చెందిన ఏరుకొండ భాస్కర్ (35) తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, ఎదురుగా వస్తున్న ట్రాక్టరును బలంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో భాస్కర్ తలకు తీవ్ర గాయాలై రక్తస్రావమైంది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే వీణవంక 108 సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈఎంటి ఐలవేణి కుమారస్వామి, పైలెట్ సులుగూరి శ్రీధర్ బాధితుడికి అత్యవసర ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## మహాత్మనగర్‌లో మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.శిబిరంలో భాగంగా ఎత్తు, బరువు, బీపీ, జి.ఆర్.బి.యస్, ఈసిజి పరీక్షలతో పాటు వైద్యుల ప్రత్యక్ష కన్సల్టేషన్ ఉచితంగా అందించారు. ప్రముఖ వైద్య నిపుణులు డా. ఆర్. నాగరాజు కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్,డా.సి.వేణుగోపాల్ కన్సల్టెంట్ ఆర్థోపెడీషియన్, డా.అబ్దుల్ వారిస్ ఉస్మానీ (తహా) జూనియర్ కన్సల్టెంట్ జనరల్ సర్జన్ పాల్గొని రోగులను పరీక్షించి అవసరమైన వైద్య సలహాలు అందించారు.గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ మాల పుష్పలత ప్రారంభించారు

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం శాంతినగర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మాలోత్ పుష్పలత ఉపసర్పంచ్ తిరుపతి డైరీ చైర్మన్ సాయి మల్లేశం మండల అధికారి రాహుల్, శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది అమిత్, గణపతి, రాములు, గోపాల్, ప్రవీణ్, భూపతి, పాల్గొన్నారు.



## మేడారం ప్రసాదం బుకింగ్స్‌లో కరీంనగర్ మొదటి స్థానం

**సూర్య కరీంనగర్**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లలేని భక్తులకు ఆర్టీసీ కార్గో ఇంటి వద్దకు బంగారాన్ని అందజేసే కార్యక్రమాన్ని చేపట్టినది ఇట్టి కార్యక్రమంలో ఆన్లైన్లో, కార్గో కేంద్రాలలో,డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల ద్వారా బుకింగ్స్ చేసుకున్న భక్తులకు బంగారం (బెల్లం) అమ్మవారి ఫోటో పసుపు కుంకుమను జాతర సందర్భంగా చేరవేసే విషయం మీకు తెలిసిందే..గత నెల 17 నుండి ప్రారంభమైన బుకింగ్స్ ఈనెల 5వ తేదీతో ముగిశాయి.ఆర్టీసీ కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా 211 బుకింగ్స్ నమోదు అయ్యాయి రూపాయలు 63089=00 ఆదాయం రాగా జోన్లో కరీంనగర్ రీజియన్ మొదటి స్థానంలో నిలిచినట్లు కార్గో మేనేజర్ వెంకటనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమ్మవారి బంగారం బుకింగ్ చేసుకున్న భక్తులకు కార్గో మేనేజర్ వెంకటనారాయణ, జి రాజు రీజనల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఎల్ చంద్రమౌళి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఎన్ అన్వేష్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆధునిక సాంకేతికతతో మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తి గుర్తింపు

**- కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు సంవత్సరాల క్రితం కనిపించకుండా పోయిన వ్యక్తిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో విజయవంతంగా గుర్తించినట్లు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.మూడు సంవత్సరాల క్రితం తన భార్య అనూషతో ఉన్న అపోహల కారణంగా, పస్తం సురేష్ (32), తండ్రి రాజయ్య, గౌతమీనగర్, గోదావరిఖని నివాసి, తన అత్తవారి ఇంటి అయిన దుర్షేడ్ గ్రామం నుంచి స్వచ్ఛందంగా వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు.ఆ రోజు నుంచి కరీంనగర్ రూరల్ పోలీసులు స్థానిక విచారణలు, సాంకేతిక విశ్లేషణ, అంతర్రాష్ట్ర సమన్వయం ద్వారా నిరంతరంగా విచారణ కొనసాగించారు. విచారణలో భాగంగా అతను ముందుగా విశాఖపట్నం ప్రాంతంలో, అనంతరం నేపాల్ దేశంలోని కాఠ్మండులో నివసిస్తున్నట్లు గుర్తించారు.నిరంతర ఫాలో అప్ మరియు ఆధునిక సాంకేతికత ఆధారంగా సమన్వయం జరిపి మిస్సింగ్ వ్యక్తిని నేపాల్‌లోని కాఠ్మండులో ట్రేస్ చేయగలిగారు. ఈ రోజు ఆయన స్వయంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు హాజరై సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించబడింది.ఈ కేసును ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నిరంజన్ రెడ్డి పర్యవేక్షణలో సాంకేతికత ఆధారంగా విజయవంతంగా పరిష్కరించారు. మిస్సింగ్ కేసుల పరిష్కారంలో సాంకేతికతను వినియోగిస్తూ ప్రజల భద్రత పట్ల తమ నిబద్ధత కొనసాగుతుందని కరీంనగర్ రూరల్ పోలీసులు తెలిపారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**సూర్య చొప్పదండి**




చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న ప్రజా సేవకు ఆకర్షితులై శనివారం రోజున చొప్పదండి క్యాంప్ కార్యాలయంలో మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గసికంటి సోనియా కుమార్ (4వ వార్డ్ సభ్యురాలు), గ్రామ శాఖ మహిళ అధ్యక్షురాలు కవిత, 12వ వార్డ్ సభ్యులు అవుల శ్రీనివాస్, మావురాల ఎల్లమ్మ సాంగ్ ఫేమ్ ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్, నాయకులు డి రాజయ్య, కె అనిల్, కె మహేష్, బి సురేష్, కె ప్రభాకర్, కె లక్ష్మణ్, డి.అంజయ్య, జి.అంజయ్య, డి.శేఖర్, బి.మహేష్, మాణిక్యం, అనిల్ కుమార్, కుమారస్వామి గార్లతో పాటు దాదాపు 50మంది నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి స్థానిక శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ సముచిత గౌరవం దక్కుతుందని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్, ఉపసర్పంచ్ కళ్యెం రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి, వార్డు సభ్యులు ఈర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత సర్వేల్లో ముందంజలో సొగాని కొమరయ్య

## - డివిజన్-10 అభివృద్ధే లక్ష్యమని హామీ

సూర్య కరీంనగర్




డివిజన్-10లో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అంతర్గత సర్వేల్లో సొగాని కొమరయ్య ముందంజలో ఉన్నట్లు సమాచారం. అధికారికంగా వెల్లడించకపోయినా, పార్టీకి చెందిన కొందరు నేతలు గోప్యంగా ఈ విషయాన్ని అంగీకరిస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ప్రచార సభలకు వస్తున్న జనసందోహం, ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం కూడా ఈ సంకేతాలను మరింత బలపరుస్తున్నాయని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలను నేరుగా కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్న సొగాని కొమరయ్య, డివిజన్ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని చెబుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుడునీ నేను కాదు. డివిజన్‌లోనే 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు. డివిజన్‌లో మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు అవసరమైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు పదవ డివిజన్లో ఏసీ గుర్తుకు ఓటు వేసి తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరుతూ సొగాని కొమరయ్య విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

### గెలుపు తీరాలకు చేరువలో...

# 9వ వార్డు బీజేపీ పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్)

సూర్య జమ్మికుంట



జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో 9వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో వేగం పెంచుతూ దూసుకుపోతున్నారు. ఇంటింటి ప్రచారం, వీధివీధి సమావేశాలు, ప్రజలతో నేరుగా మమేకమవుతూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా వింటూ, తాను కౌన్సిలర్‌గా గెలిస్తే పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇస్తున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిదీపాలు, పారిశుధ్యం, పేదల గృహ సమస్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన ప్రణాళికను ప్రజల ముందు ఉంచుతూ విశ్వాసం కలిగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా యువత, మహిళలు, వృద్ధులతో ప్రత్యేకంగా సమావేశమవుతూ వార్డు అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తానని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, స్వచ్ఛమైన వాతావరణం కోసం బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జమ్మికుంట పట్టణానికి మరింత మేలు చేస్తాయని పేర్కొన్నారు. పొనగంటి రవీందర్ ప్రచారానికి వార్డు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రచారంలో పాల్గొనడం, బీజేపీ జెండాలు ఎగరవేయడం ద్వారా మద్దతు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా పి.జె.ఆర్ యొక్క అందుబాటు స్వభావం, సేవాభావం ప్రజలను ఆకర్షిస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా పొనగంటి రవీందర్ మాట్లాడుతూ, "9వ వార్డు అభివృద్ధే నా ఏకైక లక్ష్యం. మాటలకే పరిమితం కాకుండా పనుల ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెడతాను. ప్రతి సమస్యకు పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. మొత్తానికి జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు బీజేపీ అభ్యర్థిగా పొనగంటి రవీందర్ (పి.జె.ఆర్) ప్రచారంలో దూసుకుపోతూ ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతున్నారు.

# మరింత అభివృద్ధి చేస్తా... ఆశీర్వదించండి....

## - 17వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బాబా షరీఫోద్దీన్(ఇమ్రాన్)

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ మున్సిపల్ 17వ వార్డులో ప్రజల మద్దతుతో గత ఎన్నికల్లో విజయం సాధించి అభివృద్ధి చేశానని, ఈసారి మరోసారి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని 17వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాబా షరీఫోద్దీన్(ఇమ్రాన్) అన్నారు. గత ఎన్నికల్లో తన శ్రీమతి నూరిన్ కౌన్సిలర్ గా విజయం సాధించగా, ఆమెకు చేదోడు వాదోడుగా ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేశారు. అంతకు ముందు కో ఆప్షన్ సభ్యుడిగా పని చేసిన బాబా షరీఫోద్దీన్ (ఇమ్రాన్) వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని అన్నారు. 17వ వార్డులో డ్రైనేజీ సమస్యల పరిష్కారం, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రతి రోజు ముందుండి పని చేయడం ఇమ్రాన్ దంపతుల సంస్కారంగా ప్రజలు భావిస్తున్నారు. 17వ వార్డులో ఎన్నికల సమయంలోనే కాకుండా నిరంతరం ప్రజల సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్న బాబా షరీఫోద్దీన్ పట్ల వార్డు ప్రజలు పూర్తి సంతృప్తితో ఉండడంతో గెలుపు బాటలో పయనించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తన తండ్రి గౌస్ బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఇమ్రాన్ రాజకీయాల్లో సేవ చేస్తూ ప్రజల మద్దతు, అభిమానాన్ని చూరగున్నారు. వార్డులో ప్రతిరోజు పర్యటనలు చేస్తూ సమస్యలను గుర్తించడం, అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించడం చేస్తుండడంతో ప్రజలు ఆయన పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సేవ చేసే వ్యక్తి తమకు ప్రతినిధిగా ఉంటే పనులు సులభమవుతాయని 17వ వార్డు ఓటర్లు బాబా షరీఫోద్దీన్ కు స్పష్టం చేస్తున్నారు. నిరంతరం ప్రజల సేవ కోసం పాటుపడే వ్యక్తి బాబా షరీఫోద్దీన్ ను కాదని మరో వ్యక్తిని ఎలా ఎన్నుకుంటామని పలువురు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల మద్దతు మెండుగా ఉండడంతో ఆయన విజయం నల్లేరు పై నడకగా మారింది.

# గెలుపు దిశగా బండారి వేణు

## - 51వ డివిజన్‌లో పెరుగుతున్న ప్రజా మద్దతు

సూర్య కరీంనగర్




కరీంనగర్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ 51వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి బండారి వేణుకు ప్రజా మద్దతు రోజురోజుకు పెరుగుతోందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సిట్టింగ్ కార్పొరేటర్‌గా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న ఆయనకు ఈసారి కూడా గెలుపు అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.గతంలో బీఆర్ఎస్ కార్పొరేటర్‌గా 41వ డివిజన్‌లో సేవలు అందించిన బండారి వేణు, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. "అన్న" అని పిలిస్తే స్పందించే నాయకుడిగా ప్రజలలో విశ్వాసం సంపాదించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎవరైనా సరే, పోటీలో బండారి వేణుకే పైచేయి ఉండొచ్చని కొందరు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారని సమాచారం. డివిజన్ ఓటర్లలో కూడా ఆయనకు అనుకూల వాతావరణం కనిపిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. 51వ డివిజన్ అభివృద్ధి కొనసాగాలంటే తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ బండారి వేణు విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

# మల్కాపూర్--లక్ష్మీపూర్‌లో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

సూర్య కరీంనగర్



కరీంనగర్ నగరంలోని 16వ డివిజన్ మల్కాపూర్-లక్ష్మీపూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డికి మద్దతుగా శనివారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు అత్యధిక మెజార్టీతో జగన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ, డివిజన్ అభివృద్ధి బాధ్యతను కాంగ్రెస్ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాల లబ్ధిదారులు కాంగ్రెస్‌కు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. 16వ డివిజన్‌ను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి కాంతాల జగన్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, బొమ్మ ఈశ్వర్ గౌడ్, కోటోజు శ్రీనివాసు, కాశిపాక శంకర్, ఎలగందుల సర్పంచ్ నిమ్మల అంజన్న, గసికంటి కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ గెలవాలి

## - జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

సూర్య, హుజురాబాద్:



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా పాలన చేస్తూ అభివృద్ధి చేస్తుందని, ఇది కొనసాగాలంటే కాంగ్రెస్ గెలవాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్నర్ మీటింగులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెరుగైన పాలన అందిస్తుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి మరిచిపోతే కాంగ్రెస్ అభివృద్ధిని కొనసాగిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గెలిచిన రెండున్నర సంవత్సరాల్లో నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా సాధించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థనను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థులు బద్దుల ఉపేంద్ర, పంజాల సతీష్, చందమల్ల పుణ్య, సొల్లు సునీత, కోయల్ కార్ భారతి, జమలాపురం రాణి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికై... మేనిఫెస్టోతో ముందుకు

## - 5వ వార్డు అభ్యర్థి పిట్టల అపర్ణ

సూర్య, హుజురాబాద్



రాజకీయ పార్టీలన్ని గెలుపు గుర్రాల పేరుతో ధనవంతులకు మాత్రమే టికెట్లు ఇస్తుండడంతో ప్రజలకు సేవ చేయాలని ఉండే మధ్య తరగతి వారికి స్థానం లేకుండడంతో స్వతంత్ర అభ్యర్థిగా మేనిఫెస్టోతో పిట్టల అపర్ణ ముందుకు వచ్చింది. తాను వార్డు ప్రజలకు ఏం చేయాలనుకున్నదో స్పష్టం చేస్తూ ఓటర్లను ఆపిల్ గుర్తుకు ఓటెయ్యాలని కోరుతుంది. ప్రజల అభిమానంతో తాను విజయం సాధిస్తే కౌన్సిలర్ గా ప్రమాణం చేసిన అతి త్వరలోనే వార్డులో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తానని ప్రకటించింది. ఇంతేకాక వార్డులో పుట్టిన ఆడపిల్ల ప్రసవ ఖర్చులకు, ప్రతి ఆడపిల్ల వివాహానికి రూ. 5116 రూపాయలు అందిస్తానని తెలిపింది. అంతేకాక వార్డులో మృతి చెందిన వారికి ఖర్చులు నిమిత్తమై ఐదువేల రూపాయలు ఇవ్వడమే కాక ప్రభుత్వ పథకాలను అందిస్తానని అపర్ణ తెలిపింది. వార్డులో అందరి సమస్యలను తనవిగా చూసుకుంటానని ప్రజలకు అపర్ణ హామీ ఇస్తుంది. అపర్ణ ప్రచారంతో వార్డు సభ్యులు ఆమె వైపు ఆసక్తిగా చూస్తున్నారు.

# 51వ డివిజన్‌లో ఘనంగా బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

## - గంగుల కమలాకర్‌తో మేచినేని అశోక్ రావు



**సూర్య కరీంనగర్**

నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మేచినేని అశోక్ రావుతో కలిసి మాజీ మంత్రి, కరీం నగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శనివారం ఘనం గా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పేరుపేరు నా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రచారం సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు స్థానికులు ఘన స్వాగతం పలి కారు. మహిళలు నుదు టిపై తిలకం దిద్ది, శాలువాలతో సత్కరించి బీఆర్ఎస్ పార్టీకే మద్దతు తెలుపుతామని హామీ ఇచ్చారు. వీధు ల్లోని కిరాణా, లాండ్రీ తదితర దుకాణాలకు వెళ్లి వ్యాపా రులతో మమేకమవుతూ అభ్యర్థికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా లాండ్రీ షాప్ యజమాని, టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ అందించారని గుర్తుచేస్తూ తప్పకుండా కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ గత రెండేళ్లలో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు కరీంనగర్ నగర అభివృద్ధికి సరైన నిధులు అందించలేదని విమ ర్శించారు. బీఆర్ఎస్ పార్టీ మాత్రమే నగర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోం దని, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి కరీంనగర్‌ను మరింత అద్భుతంగా తీర్చిదిద్దు తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. "పువ్వు వాడిపోయింది, చెయ్యి విరిగి పోయింది... కారు దూసు కెళ్తుంది" అంటూ ప్రజలు కారు గుర్తుకు మద్దతు ఇవ్వాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ ఎస్ నాయకులు మొగిలి ఎల్లమ్మ, మొగిలి శ్రీనివాస్ తిరు పతి, రమేష్, రవి, సమ్మయ్య, దూళికట్ట రవీందర్ రావు ,కుమ్మరి ప్రభాకర్, సుధాకర్, సవాళ్ల దేవేందర్, మధు కర్ పటేల్ బండారి అంజి, మేచినేని పవన్ రావు తో పాటు కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# 42వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి యాదగిరి సునీల్ రావు ఇంటింటా ప్రచారం

**సూర్య కరీంనగర్**




ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు 42వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి యాదగిరి సునీల్ రావు ఇంటింటా తిరుగుతూ డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కరీంనగర్‌లో జరిగిన అభివృద్ధి ఎక్కువగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రూ.1500 కోట్లకు పైగా నిధులు అందించిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలంటే భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 42వ డివిజన్ కార్పొరేటర్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారం సందర్భంగా ప్రతి ఇంటి వద్ద ప్రజలు సునీల్ రావుకు బ్రహ్మరథం పడుతూ, సోదరీమణులు హారతులతో స్వాగతం పలుకుతూ ముందస్తు విజయోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, శ్రేణులు మరియు స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# "గెలుపు" బాటలో" పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి"..

## - అన్ని వర్గాల మద్దతుతో ప్రజల నీరా"జనాలు".

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నగర పాలక సంస్థ49వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ చేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డిలకు మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు సీసీ రోడ్లుతదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో రోజురోజుకు డివిజన్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డిలకు పెద్ద ఎత్తున మద్దతు పలికి నీరాజనాలు అందిస్తున్నారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. కార్నర్ మీటింగ్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ కొత్త పథకాలపై సవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. దీంతో 49 వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పటేల్ పద్మశ్రీ శ్రీనివాస్ రెడ్డిల గెలుపు బాటలో పయనిస్తున్నారు.

# "విజయం" బాటలో" గుండాటి శ్రీనివాస్ రెడ్డి"..

## - 22వ డివిజన్ అన్ని వర్గాల ప్రజల మద్దతుతో నీరా"జనాలు".

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ నగర పాలక సంస్థ22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు. డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ చేయి గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. డివిజన్లోని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి గుండాటి శ్రీనివాస్ రెడ్డిలకు మద్దతు పలికారు. డివిజన్లోని ప్రతిరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరచిన ఘనత గురించి ప్రజలకు వివరిస్తున్నారు. డివిజన్లో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీలు సీసీ రోడ్లుతదితర సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నారు. ఎన్నికలు ఈనెల 11న జరగనున్న నేపథ్యంలో రోజురోజుకు డివిజన్లోని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డికి పెద్ద ఎత్తున మద్దతు పలికి ప్రజలు నీరాజనాలు అందిస్తున్నారు. ఏ కాలనీకి వెళ్లిన మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికి తమ ఇంటిల్లిపాది ఓట్లన్నీ మీకే అంటూ భారీ మద్దతు పలుకుతున్నారు. కార్నర్ మీటింగ్లు పెట్టి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ కొత్త పథకాలపై సవివరంగా ప్రజలకు వివరిస్తున్నారు. దీంతో 22వ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుండాటి శ్రీనివాస్ రెడ్డి గెలుపు బాటలో పయనిస్తున్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**సూర్య ధర్మపురి:**

మునిసిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా శనివారం ధర్మపురి లోని 3,1,13,7,5 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల తరపున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రచారం నిర్వహించారు.

# 20 వార్డులో జోరుగా మాచర్ల వనమాల ప్రచారం

## - ప్రజల కోసం ముందుంటా

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని 20వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిని మాచర్ల వనమాల ఇంటింటికి తిరుగుతూ తాను గెలిస్తే ఏం చేస్తానో తెలుపుతూ జోరుగా ప్రచారం కొనసాగిస్తుంది. శనివారం ఆమె వార్డులోని పలు ప్రాంతాలను తన అభిమానులతో కలిసి ప్రచారం నిర్వహించారు. తాను ప్రజల కోసం కష్టపడ్డ ప్రజలు గుర్తించారు తప్ప రాజకీయ నాయకులు గుర్తించలేదని, అయినప్పటికి తనకు ప్రజల గుర్తింపు అవసరమని, అందుకే ప్రజల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు వనమాల తెలిపారు. ఏసి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. అనంతరం వనమాల కుమారుడు మాచర్ల నరేష్ మాట్లాడుతూ... కష్టపడే వారికి టికెట్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ తనను మోసం చేసిందని తన ఆవేదన వ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి


## - ఉగాది తర్వాత ఇందిరమ్మ ఇల్లు - మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**సూర్య, హుజురాబాద్**

పదేళ్లలో రాష్ట్రం అధోగతి చెందిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించారని, వాటిని కొనసాగించాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు నడుస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ధ్వంసం చేసిన వ్యవస్థలను సరిచేస్తూ చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి చేసే వారికి ఎన్నికల్లో ప్రజలు మద్దతు ఇవ్వడం ద్వారా వారికి మరింత ధైర్యాన్ని ఇచ్చినట్లు అవుతుందన్నారు. అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యమవుతుందని, అధికారం కోల్పోయిన వాళ్ళతో కానీ, అధికారం కోరుకుంటున్న వాళ్లతో గాని సాధ్యం కాదన్నారు.

**- ఉగాది తర్వాత ఇందిరమ్మ ఇల్లు...**

రాష్ట్రంలో పేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో



రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉగాది తర్వాత రెండో విడత ప్రారంభమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం గెలిచిన వ్యక్తి కన్నా ఓడిపోయిన వ్యక్తి ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకుని వస్తూ ప్రజల సేవ చేస్తున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికి ఇష్టమైన వ్యక్తి ప్రణవ్ బాబు అని, అందుకే ప్రత్యేకంగా హుజురాబాద్ ప్రాంతానికి నిధులు ఎక్కువ కేటాయిస్తామని చెప్పమని సూచించారని అన్నారు. పేదలకు గత ప్రభుత్వం ఇచ్చే దొడ్డు బియ్యం కాకినాడ పోర్టుకు దళారుల వద్దకు పోయేదని, ప్రభుత్వ డబ్బు వృధా కాకుండా, దళారుల పాలు కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో పేదలకు సన్న బియ్యం ఇస్తుందన్నారు. అన్ని రకాల పనులు చేస్తూ ప్రజల అభిమానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చూరగొందని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రణవ్ కు బలం చేకూర్చాలని అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ... జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ప్రభుత్వ పాలనకు మద్దతు అని అన్నారు. రాబోయే రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గానికి తాము అండగా ఉంటాం అని, హుజూరాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్ని సర్వేలు చెబుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ సమస్యలను పరిష్కరిస్తాం అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం తాను ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేస్తున్నానని, మరిన్ని నిధులు వచ్చేలా ప్రయత్నాలు చేస్తానని అన్నారు. హుజురాబాద్, జమ్మికుంటలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా మరింత అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు రొంటాల సుహాసిని, పుల్లూరు శ్రీకాంత్, మంద శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## - ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు కోరిన మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి రాంనగర్, టెలిఫోన్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, కార్పొరేషన్ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ ప్రజలకు పనులు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కరీంనగర్ అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులు, డివిజన్ ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

## - ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలపై అవగాహన కల్పించాలి - పీ.హెచ్.సిలో ప్రసూతి సంఖ్య పెంచాలి

## - వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత



మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.




ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేం దుకు బెంచీలు తదితర సౌక ర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశు వులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యున ైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మంత్రుల సభలో జిల్లా కోసం నినాదాలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న మంత్రుల సభలో జిల్లా సాధన సభ్యులు జిల్లాలు ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. డిసిఎంఎస్ కాంప్లెక్స్ చౌరస్తాలు కాంగ్రెస్ కార్నర్ మీటింగ్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబులు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతుండగా జిల్లా సాధన సభ్యులు భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకట రాజం, వేల్పుల రత్నం, సాదుల రవీందర్ బాబు, సందల వెంకన్న, ఈశ్వర్ రెడ్డి తదితరులు జిల్లా ఏర్పాటు చేయాలని నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని బయటకు పంపించి వేశారు.

**- మహిళల నిరసన....**

కాంగ్రెస్ మంత్రుల సమావేశంలో మంత్రులు మాట్లాడుతుండగా మహిళలు తమకు రూ. 2500 రావడం లేదని, గ్యాస్ డబ్బులు ఖాతాలో పడడం లేదని నిరసన వ్యక్తం చేశారు.

# ధర్మపురి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు

**సూర్య వెల్గటూర్**



ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ధర్మపురి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు 10వ వార్డు అభ్యర్థి సంగి సత్తమ్మ గెలుపు కోసం వెల్గటూర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం వెల్గటూర్ మండల బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సత్తెమ్మ గెలుపు కోసం10 వ వార్డు లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి సంగి సత్తెమ్మ ను భారి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లు ను కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లకొత్తపేట సర్పంచ్ ధ్యావనపల్లి సుధాకర్, సీనియర్ నాయకులు అల్లం శంకరయ్య,కుమ్మరి వెంకటేష్,బోగే రాజయ్య, మెరుగు కొమురయ్య,పూదరి రాజేందర్, కారుకూరి సత్తయ్య, రామిల్ల సనీల్, కుశనపల్లి రవి,బత్తిని భరత్ పాల్గొన్నారు.

# బీజేపీ తోనే మున్సిపల్ అభివృద్ధి.

## - పట్టణంలో బీజేపీ నాయకుల భారీ ర్యాలీ

**సూర్య, రాయికల్**



రాయికల్ మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే బిజెపితోనే సాధ్యపడుతుందని బిజెపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి మచ్చ నారాయణ అన్నారు. రాయికల్ పట్టణంలో 12 వార్డులకు చెందిన బిజెపి అభ్యర్థులు తమ కార్యకర్తలు ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పట్టణంలో అభివృద్ధి శూన్యమని, అడుగడుగునా అవినీతికి పాల్పడ్డారని,పట్టణం అభివృద్ధి చెందాలంటే బిజెపి తోనే సాధ్యమని అన్నారు. స్థానిక సంస్థలైన పట్టణ గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తున్నది బిజెపి ప్రభుత్వం అని పేర్కొన్నారు. రాయికల్ పట్టణము అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి,మండల ఇంచార్జ్ ముత్యంరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు పడాల తిరుపతి,సీనియర్ నాయకులు మంగళారపు లక్ష్మీనారాయణ,ఆశన్న,సామల్ల ప్రసాద్, కల్లెడ ధర్మపురి,సురతాని భాగ్యలక్ష్మి, శ్రీధర్,రాము,సంజీవ్ వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనిచేసే అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రచారం.

**సూర్య జగిత్యాల**



భవిష్యత్తులో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ ప్రజలకు సేవ చేసే అభ్యర్థులను గెలిపించాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఓటర్లను కోరారు. జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం ధరూర్ క్యాంపు వాకర్స్ అసోసియేషన్ ని కలిసి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్న కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని, తనకు మద్దతు తెలుపాలనీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు.

# అభివృద్ధి అనేది రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు

## - ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమిటీ చెప్పాలి

## - పార్టీ కోసం పని చేసిన వారికి అండగా ఉంటా - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**

అభివృద్ధి అనేది రాజ్యాంగం ప్రకారం పౌరుల హక్కు అని, ప్రభుత్వం చట్ట ప్రకారం పౌరులకు అందించే పథకాలను సద్వినియోగం చేసుకుంటారని మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణ కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల,రాయికల్ పట్టణాల్లో ప్రత్యేకమైన రాజకీయ పరిస్థితులు కనబడుతున్నాయని,ఇటువంటి పరిస్థితులు ఎదురవుతాయని ఊహించలేదన్నారు.ఏ పార్టీ కార్యకర్తలైన పార్టీ కోసం పనిచేసిన వారికి అవకాశం లభించడం సహజం అని,జగిత్యాల, రాయికల్ లో బి.ఆర్.ఎస్ ప్రవాహానికి ఎదురీదినమని, గత పదేళ్లు కాంగ్రెస్ జెండా విడువకుండా ఆనాటి పరిస్థితిలో అన్ని స్థానాల్లో పోటీ చేయలేని పరిస్థితిలో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కేవలం జగిత్యాల, రాయికల్ లో మాత్రమే అన్ని స్థానాల్లో పోటీ చేసినం అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే స్పీకర్ కు బీ ఆ ఎస్ పార్టీ లో కొనసాగుతున్నట్లు అఫిడవిట్ దాఖలు చేశారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికలో జగిత్యాలలో 50 స్థానాలకు 30 స్థానాలు ఎమ్మెల్యే ప్రతిపాదించారని,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు 20 పేర్లు, ప్రతిపాదించారన్నారు. రాయికల్ 12 స్థానాలకు ఏడు స్థానాలు కాంగ్రెస్ కు సంబంధం లేని వ్యక్తులకు బీ ఫారం కేటాయించారన్నారు .ఏడుగురు బీ ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు,ఐదుగురు మాత్రమే



కాంగ్రెస్ పార్టీ జెండా మోసినోళ్ళు అని అన్నారు.చట్ట సభలకు ఎన్నికైన వారు ఎవరైనా తన ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం వారి బాధ్యతని,కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని తెలంగాణ అభివృద్ధి కావాలంటే మోడీ కాదని, తెలంగాణ అభివృద్ధి మన హక్కు కాదా అని ప్రశ్నించారు.మూడు ఉమ్మడి జిల్లాల్లోని 32 స్థానంలో ఏకైక సభ్యుడిగా ఎన్నికైన,అభివృద్ధిలో నేను వెనకబడ్డానా అని అన్నారు.బోర్నపల్లి వంతెనకు 70 కోట్లు కేటాయింపజేసిన అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడితే ఆశ్చర్యం కలుగుతుందని,2019 లో శాసన మండలిలో ఏకైక సభ్యుడిగా బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించి,ఒంటరి పోరాటం చేసినానని,నేను అభివృద్ధి చేయలేదా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, దశాబ్ద కాలం పోరాటం చేసిన కార్యకర్తలు కౌన్సిలర్ టిక్కెట్లు ఆశిస్తే తినే కాడి పళ్ళెం ఎత్తుకెళ్లారని అన్నారు.ఏం తప్పు చేశారు,ఎందుకీ శిక్ష,కేవలం జీవన్ రెడ్డి సహచరుడిగా ఉండడం తప్పా అని నిలదీశారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలు నిధుల మంజూరులో భాగంగా రాయికల్ మున్సిపాల్ కు మంజూరు చేసిన రూ.15 కోట్లు, ఆనాటి టీ యు ఎఫ్ డీ సీ నిధులు కాకుండా,రాయికల్ కు అదనంగా తీసుకువచ్చిన నిధులు ఏవో చెప్పాలన్నారు. రాయికల్ లో ప్రజలు మార్పు కోరుతున్నారని,గత ఐదేళ్లుగా మున్సిపల్ అవినీతికి, అవకతవకలకు కేంద్రంగా కొనసాగిన రాయికల్ లో ప్రజలు మార్పు కోరుతున్నారని ,గ్రీన్ జోన్ ఇండస్ట్రియల్ జోన్ ల పేరిట ఇళ్ల నిర్మాణాలకు అనుమతి ఇవ్వలేదు. నిజం కాదా అన్నారు.జోన్ల నిబంధనలతో ఆటంకములు ఏర్పడకుంట చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యేగా మీకు లేదా అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఆస్పత్రి భూమి కబ్జా గురి అవుతుంటే ఏనాడైనా మాట్లాడినవ అని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. వలసవాదులు, అవకాశ వాదులకు ఓటు హక్కు తో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.పదవి ఉన్నా లేకున్నా,నాకు బాధ్యత ఉందనిఅభివృద్ధి అనేది రాజ్యాంగం ఇచ్చిన పౌర హక్కుతో రాయికల్ లో మౌలిక వసతుల కల్పనకూ ప్రాధాన్యత ఇస్తూ ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతా అన్నారుకాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందని,కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్త గా రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిల్చిన కార్యకర్తలకు అండగా నిలుస్తూ నా బాధ్యత నిర్వర్తిస్తున్న అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పార్టీ మండల నాయకులు గోపి రాజారెడ్డి, ఎద్దండంఢి భమారెడ్డి,బాపురపు నరసయ్య,మున్ను,లింగారెడ్డి, మహిపాల్ రెడ్డి,తంగేళ్ల రమేష్, నరేష్, మోబిన్,షాకీర్, భూమయ్య,రమేష్,పట్టణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీల అభివృద్ధి

## - భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## - సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

**సూర్య, మెట్‌పల్లి:-**

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తో మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధిని ఆకాంక్షించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పలు కార్నర్ మీటింగ్ లలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత, రేషన్ కార్డు లేని అర్హులందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతోందని మెట్‌పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని త్రాగునీరు విద్యుత్ డ్రైనేజీ సిసి రోడ్ల వంటి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాకుండా అర్హులను గుర్తించి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను అందజే యడం జరిగిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి అధిక నిధులు మంజూరు చేస్తామన్నారు అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి జరిగిందంటే కేవలం అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణానికి 520 ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు అందజేయడం జరిగిందిదని ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే ఎన్నికలు ముగిసాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు నూతన రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నందయ్యా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు,కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు, పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆయా వార్డుల ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





# తాగునీటి కోసం కోతుల ఫీట్లు



**సూర్య, సెంటినరీ కాలనీ**

అడవుల్లో ఉండాల్సిన కోతులు నేడు ప్రజా జీవనంలో తిరుగుతున్నాయి. వాటికి తాగునీరు కూడా దొరకడం కష్టంగా మారింది. ఈ క్రమంలో ఒక గృహం లోకి చొరబడి నీటిని తాగుతున్న కోతుల హంగామా ఇది.

- పీవీరావు, సూర్య, సెంటినరీ కాలనీ

# పత్తిపాకలో రాత్రి దొంగతనం

**సూర్య ధర్మారం**



ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో శుక్రవారం రాత్రి మెన్నేని వెంకట నర్సింగరావు ఇంట్లో తలలు పగులగొట్టి బంగారం ఎత్తుకెళ్లారు. ధర్మారం ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పత్తిపాక గ్రామానికి చెందిన మెన్నెని వెంకట నర్సింగ రావు శుక్రవారం సాయంత్రం తన ఇంటికి తాళం వేసి వెళ్ళినాడు, శనివారం రోజు ఉదయం ఇంటికి వచ్చి చూసే సరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు అతని ఇంటి తాళం పగులగొట్టి లోపల బీరువా తెరిచి ఉన్నది అందులో గల శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి గుడికి సంబంధించిన అందాజా 19 గ్రాముల బంగారు ఆభరణాలు మరియు 510 గ్రాముల వెండి వస్తువులను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకుపోయినారు అని వెంకట నర్సింగ రావు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు. చేసుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరించడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు.

# మహాశివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ధర్మారం**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ సాంబమూర్తి దేవాలయంలో 10.వ తేదీ నుండి 15.వ తేదీ వరకు జరిగే జాతర మహోత్సవానికి హాజరు కావాల్సింది గా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను రచ్చపెల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందించారు అనంతరం జాతర సంబంధించిన వాల్ పోస్టర్స్ ను మాజీ మంత్రి ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సాంబమూర్తి దేవాలయం రచ్చపల్లి ఆలయ కమిటీ చైర్మన్ పెర్క రవీందర్ కమిటీ సభ్యులు చింతల తిరుపతి, ఉప సర్పంచ్ భైరి సురేష్, మాజీ ఎంపీటీసీ బెల్లల రోజారాణి - లక్ష్మణ్, వార్డ్ సభ్యులు తాళ్ల రాజయ్య బెల్లాల అనిల్ కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దోనికేని తిరుపతి గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు గుండ రవీందర్, నాయకులు సొల్లు అంజయ్య, పల్లె మల్లేష్ పాల్గొన్నారు.

# తాత, నానమ్మ లను గెంటేసిన మనుమడు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన రాయి భీమయ్య (85),రాయి గంగరాజు(80)అనే వృద్ధ తాత, నానమ్మ లను మనుమడు శివ కుమార్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేయగా జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. ఈ విషయంలో ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి రవి కాంత్ కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల పోషణ రక్షణ చట్టం కింద మనుమడు సాయికుమార్, కోడలు జల పై కేసు నమోదు చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఆవరణలో విలేకరులకు నానమ్మ గంగరాజు తమ గోడును వినిపించారు. మా స్వార్జిత భూములు సైతం మరణించిన మా కొడుకుకు పట్టా చేయగా కోడలు తన పేరిట పట్టా చేయించుకున్నదని, మాకు తిండి, వైద్య ఖర్చులు పెట్టమంటే అనారోగ్యంతో ఉన్న నాభర్త కొట్టగా రొండి విరిగి నడవలేని స్థితిలో ఉండగా మమ్మల్ని మా స్వంత ఇంట్లోంచి గెంటి వేయగా మా చిన్న కూతురు రాధ వద్ద జీవనం గడుపుతున్నామని, మమ్మల్ని హింసలకు గురి చేసి వెళ్లగొట్టిన మా మనుమడు శివ కుమార్, కోడలు జల పై చర్యలు తీసుకుంటూ, మా స్వంత ఇంటిలో మేము ఉండేందుకు, మాకు పోషణ, వైద్యఖర్చులు మా మనుమడు, కోడలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలిని, ఆర్డీవో కు, ఎస్పీ కి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధ తాత, నానమ్మలు తెలిపారు. ఆ వృద్ధుల వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్, కౌన్సిలింగ్ అధికారులు రిటైర్డ్ తహసీల్దార్ పి. సి. హన్మంత్ రెడ్డి, నాయిని సంజీవ రావు, వెల్ముల ప్రకాష్ రావు, సత్యనారాయణ తధితరులు న్నారు.

# రామగుండం నగరం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందాలంటే బిజెపి కి ఓటు వేయండి

## - 52 వ డివిజన్ బిజెపి అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మ ను భారీ మెజారిటీతో గెలిపించుకోండి

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు

**సూర్య-గోదావరిఖని:** రామగుండం నగరం స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలన్నా, అభివృద్ధిని వేగవంతం చేయాలన్నా మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ప్రజలు తమ ఓటు వేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని రాజస్థాన్ భవన్ లో 52 వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రామగుండం నగరానికి మరిన్ని అభివృద్ధి నిధులు తీసుకువచ్చే సామర్థ్యం కేవలం ఒక బిజెపి పార్టీకే ఉంది అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో



దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీలు, మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. అదే తరహాలో రామగుండంలో కూడా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలంటే 52 వ డివిజన్ బీజేపీ అభ్యర్థి రాజేష్ కుమార్ శర్మతోపాటు అన్ని డివిజన్ లలో బిజెపి అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. "నగరం స్మార్ట్ కావాలన్నా.. అభివృద్ధి ఫాస్ట్ కావాలన్నా.. మన ఓటు బీజేపీకే" అన్న నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. ప్రజల మద్దతుతో పారదర్శక పాలన, అవినీతి రహిత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మేరుగు హనుమంతు గౌడ్, కాసిపేట శివాజీ, వ్యాపారస్తులు తూముల అశోక్ రావు, సతీష్ సందీప్, వెంకన్న తదితరులతో పాటు మార్వాడీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా 52వ డివిజన్ లో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని రాజేష్ కుమార్ శర్మ అభ్యర్థించారు.



# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఉద్యోగ ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్:** కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లర్నింగ్ డేటా సైన్స్ ఇంజనీరింగ్ లో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థుల కొరకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ జరగక సిబిఎస్ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలో కాలేజికి చెందిన 11 మంది విద్యార్థులు ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ తెలిపారు. కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ అడవలి నవత మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరము చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని ప్రక్రియలో ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. గత వారంలో జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ లో కూడా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 31 మందికి ఉద్యోగం సాధించారని అన్నారు. ఈ నెలలో గూగుల్ మరియు ఇతర కంపెనీలు కళాశాలకి క్యాంపస్ ప్లేస్మెంట్స్ కి వస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో ఈ సంవత్సరం చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులే కాకుండా గత సంవత్సరము బీటెక్లో ఉత్తీర్ణులైన వారు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. 27 సంవత్సరాలుగా తమ కళాశాల ఎప్పటికప్పుడు ఎమర్జింగ్ కోర్సులను ప్రవేశపెడుతూ ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ఉన్న కోర్సులను ప్రవేశపెడుతూ తమ గొప్ప ఉన్నతాన్ని చాటుతున్నారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బైపీసీ విద్యార్థులకు కూడా ఇంజనీరింగ్ కోర్సులు బయోటెక్నాలజీ ఫార్మాట్యూటికల్ ఇంజనీరింగ్ బయో మెడికల్ సైన్స్ లాంటి ఎమర్జెన్సీ కోర్సులు అని నడుపుతున్న ఏకైక కళాశాల తమదని తెలిపారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి.

## - గ్రామములోని పలు వార్డుల్లో సందర్శించిన సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి.

**సూర్య చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా వ్యవస్థపై గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న బోరు బావులు,వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు, గేట్ వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి,ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. పనిచేయని మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను సరిచేయాలని, గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి స్థాయిలో లేనందున కొన్ని ఇండ్లకు నీటి సరఫరా కావడం లేదు కావున ఇలా నీటి సరఫరా జరగని ప్రాంతాలపై



ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించు కోవాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు కలిసి పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి,పంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్ కుమార్,ఉపసర్పంచ్ మేడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, గీరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, మంథని ప్రియాంక,నాంపల్లి శిరీష, పేసరి ప్రమీల గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీ ధర్మపురి అరవింద్ కార్నర్ మీటింగ్ ను విజయవంతం చెయ్యండి

## - జగిత్యాల జిల్లా ప్రబారి గడ్డం శ్రీనివాస్

**సూర్య కోరుట్ల:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం నిజామాబాదు పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్ కోరుట్లలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు.



ఆదివారం ఉదయం 11 గంటలకు ఝాన్సీ రోడ్ లో అలాగే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గర రెండు కార్నర్ మీటింగ్లో పాల్గొంటారని బిజెపి శ్రేణులు తెలిపాయి. ఈ మేరకు శనివారం పార్టీ నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగిత్యాల జిల్లా ప్రబారి గడ్డం శ్రీనివాస్ కోరుట్ల మున్సిపల్ ప్రబారి ఆలపాటి లక్ష్మీనారాయణ కోరుట్ల ప్రముఖ వైద్యులు డాక్టర్ అనుపరావు, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ తెలిపారు.

# ఆయిల్ పామ్ తోటల సందర్శన

**సూర్య, గొల్లపల్లి:** శనివారం రోజున గొల్లపల్లి మండలంలోని దట్నూర్ గ్రామంలో వివిధ ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన అధికారి



గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా దట్నూర్ గ్రామంలో 23 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న ఒరుగంటి రమణారావు మరియు రాజశేఖర్ రావు తోటలను కూడా సందర్శించడం జరిగింది. వివిధ దశలలో ఉన్న ఆయిల్ పామ్ గెలలను పరిశీలించి వాటికి తగు ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించారు. ఒక్కో ఆయిల్ పామ్ చెట్టుకు దాదాపు10 నుండి 12 గెలలు వచ్చాయని, మొత్తం తోటలోని గెలలు మొదటి దఫాగా ఏప్రిల్-మే నెలల్లో పక్వానికి వచ్చి కోతకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. జగిత్యాల జిల్లాలో 2022- 23 ఫిబ్రవరి -మార్చి నెలల్లో నాటిన ఆయిల్ పామ్ తోటల్లో దాదాపు 90% వరకు ఏప్రిల్-మే నెలల్లో కోతకు రావడం జరుగుతుందనీ తెలిపారు. అదే విధంగా జిల్లా ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులందరు ఉద్యాన శాఖ సలహాలు సూచనలు పాటించడం జరిగిందని కావున 2-3 నెలల్లో కోతకు వచ్చే ఆయిల్ తోటల రైతులు సంయమనం పాటించి సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. అదే విధముగా గెలల కోతకు సంబంధించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు గెలలు కోసే విధానం గురించి ఉద్యాన శాఖ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఉద్యాన అధికారి శ్రీమతి అర్చన, హే చవోలు, వంశీ, అన్వేష్ పినో?లెక్స్ డ్రిప్ కంపెనీ డిసివో వెంకటేష్ ,రాజేశ్వర్ రావు, సత్యనారాయణ రావు, రాంచందర్ రావు అయిల్ పామ్ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య - ఎలిగేడు:** తెలంగాణ రాష్ట్రంలో పశు సంపదను గణనీయంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పశువైద్య విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కృషి చేస్తోందని ఆ విశ్వవిద్యాలయ



ప్రొఫెసర్ డా. రామచంద్రారెడ్డి తెలిపారు. శనివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో పశువైద్య విశ్వవిద్యాలయం, పశువైద్య కళాశాల, పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ, జాతీయ సేవా పథకం (బీహా) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. శ్రీరాంపూర్, ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాల పరిధిలోని కునారం, పెగడపల్లి గుంపుల గూడెం, నర్సాపూర్, కాట్నపల్లి గ్రామాల్లో ఈ ప్రత్యేక పశువైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో పశువైద్య విశ్వవిద్యాయానికి చెందిన 20 మంది ఆచార్యులు, 10 మంది వెటర్నరీ జూనియర్ డాక్టర్లు, సంబంధిత మండల పశువైద్య అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. పాడి రైతులకు ఉచితంగా జంతు వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఆరు గ్రామాల్లో సుమారు 400 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి గర్భకోశ వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించారు. మొత్తం 1500కు పైగా అనారోగ్య పశువులకు చికిత్స అందించగా, 21 పశువులకు ప్రత్యేక శస్త్రచికిత్సలు నిర్వహించారు. అలాగే నాలుగు పశువులకు నట్టల మందులు అందించారు. ఇదే సందర్భంగా పశువుల పోషణ నిర్వహణ, పాడి పశువుల పెంపకం, మేత తయారీ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తూ తగిన సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. సతీష్ కుమార్ (ఐబూఆ), డా. మాధవిరి, డా. ఝాన్సీ, గ్రామ సర్పంచ్ పల్లెర్ల వెంకటేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, జీపి కార్యదర్శి లలిత, గోపాల మిత్ర సూపర్‌వైజర్ రాఘవ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక 'మినీ మేడారం'లో హుండీ లెక్కింపు

## - రూ. 7.65 లక్షల ఆదాయం...

**సూర్య, వీణవంక:** భక్తి పారవశ్యంతో వీణవంక మండల కేంద్రం పులకించిపోయింది. మినీ మేడారంగా ప్రసిద్ధి చెందిన వీణవంక సమ్మక్క - సారలమ్మ దేవాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని అధికారులు



శనివారం నిర్వహించారు. భక్తులు తమ ఆరాధ్య దైవాలకు సమర్పించుకున్న కానుకలను పారదర్శకంగా లెక్కించారు. ఈ కార్యక్రమం భక్తుల అపార విశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.?వీణవంకలోని సమ్మక్క-సారలమ్మ ఆలయ హుండీని అధికారులు, పోలీసుల సమక్షంలో తెరిచారు. ఈ లెక్కింపులో రూ. 7,65,700 (ఏడు లక్షల అరవై ఐదు వేల ఏడు వందల రూపాయలు) ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి స్వయంగా హాజరై భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోలీసుల నిఘా, అధికారుల సమక్షంలో లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగింది. రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతుండటంతో వీణవంక క్షేత్రం కేవలం మినీ మేడారంగానే కాకుండా, ఆధ్యాత్మిక కేంద్ర బిందువుగా మారుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏవో రాజయ్య, ఎస్ఐ తిరుపతి, పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భక్తుల కానుకలు భారీగా రావడంతో ఆలయ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు ఏర్పడ్డాయని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# సూరంపేట-గంగారం తండా ప్రధాన రహదారిపై చెట్ల తొలగింపు

## - ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం

**సూర్య కొడిమ్యాల**

సూరంపేట, గంగారం తండాలకు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రజలకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న చెట్లను స్థానిక ప్రజల కోరిక మేరకు ఈరోజు తొలగించారు. ఈ కార్యక్రమాన్ని రెండు గ్రామ పంచాయతీల సర్పంచులు గుగులోత్ వినోద్ నాయక్, అక్కేనపల్లి గంగవ్వ ప్రజల మద్దతుతో విజయవంతంగా నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డుకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మల కారణంగా బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడి ప్రమాదాలకు ఆస్కారం ఉండేది. ఈ సమస్యపై స్థానిక ప్రజలతో చర్చించిన అనంతరం వారి సమ్మతితో సర్పంచులు తక్షణ చర్యలు చేపట్టి చెట్ల తొలగింపు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూరంపేట లైన్మెన్ వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామ హెల్పర్ సుమన్ సహకారంతో విద్యుత్ లైన్లకు ఎలాంటి నష్టం కలగకుండా



జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో సూరంపేట ఉపసర్పంచ్ మామిడాల తిరుమల్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, లాల్ సింగ్, తిరుపతి, మల్లేష్, రాజ్య తేజావత్ రాజు, రాజేశం, భూక్య రాజు, టి. రాజ్యు, రమేష్, లౌడియా, జితేందర్, కె. కిషన్ తదితరులు పాల్గొని సహకరించారు. అలాగే ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన గుడాటి హరీష్, గుడాటి మల్లేశం పట్ల గ్రామ సర్పంచులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చర్యతో ప్రధాన రహదారిపై ప్రయాణం మరింత సురక్షితంగా మారిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

**- సర్పంచ్ వినోద్ నాయక్, గంగారాం తండా**

"ప్రధాన రహదారిపై చెట్ల కొమ్మల వల్ల ప్రజలు, వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల అభిప్రాయం మేరకు ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రజల భద్రతే మా ప్రాధాన్యం. ఇలాంటి సమస్యలు ఉన్న చోట్ల ముందస్తుగా చర్యలు కొనసాగిస్తాం."

**- సర్పంచ్ అక్కేనపల్లి గంగవ్వ, సూరంపేట్**

"ప్రధాన రహదారిపై ఉన్న సమస్య గ్రామ ప్రజలకు ఎన్నాళ్లుగా ఇబ్బందిగా మారింది. ప్రజల అభిప్రాయం మేరకు ఈ పనులు చేపట్టాం. రాకపోకలు సురక్షితంగా సాగేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తాం. ప్రజల సహకారంతో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్తాం."

# రాయికల్ పట్టణంపై గులాబీ జెండా ఎగురవేస్తాం

**- దావ వసంత సురేష్**

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 1,5, 10, 11,12 వ వార్డులలో కైరం రమణ, వల్లకొండ సంధ్య,పెండాల వనిత,మారంపల్లి సాయి కుమార్, సిర్ప మణిదీప్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులక మద్దతుగాజిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాలు పూర్తయిన కూడా ఏ ఒక్క అభివృద్ధి రాయికల్ పట్టణంలో చేయలేదని,ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి అంతా కేసీఆర్ హయాంలోనే జరిగిందన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తె మోసపోతారని, కారు గుర్తుకే ఓటేసి వారికి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. రాయికల్ పట్టణంలో తప్పకుండా గులాబీ జెండా ఎగరేవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్కం రవి, శ్రీధర్ రెడ్డి, ఎలిగేటి అనిల్ కుమార్,బర్కాం మల్లేష్, మహేశ్వర్ రావు సాయి కుమార్, మహేష్ గౌడ్, చిట్ల రమణ,రాజేందర్ గౌడ్,ప్రశాంత్ రావు,చాంద్ పాషా, శ్రీను,లక్ష్మణ్, రాంప్రసాద్, వెంకటేష్,వేణు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో వికేంద్రీకరణ దోపిడీ జరుగుతోంది

## - రామగుండంలో నయవంచక పాలన - బల్దియా ఎన్నికల నేపథ్యంలో చార్జిషీట్

## - బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్రీకరణ దోపిడీ జరిగితే ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజల అభివృద్ధి కోసం వచ్చిన నిధులు, అధికారాలు ప్రజలకు ఉపయోగపడకుండా ఆ పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కాంట్రాక్టర్లు కలిసి తమ స్వార్థానికి దోచుకుంటూ వికేంద్రీకరణ దోపిడికి పాల్పడుతున్నారని బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు ఆరోపించారు. ఈ మేరకు ఆయన శనివారం ఇక్కడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా రామగుండం నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు పెట్రేగిపోతున్నాయని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రెండేళ్ల కాంగ్రెస్ రౌడీ పాలన, అబద్ధపు హామీలపై తాము చార్జిషీట్ విడుదల చేయడం జరిగిందని చెప్పారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రామగుండం ప్రజలను నయవంచనకు గురి చేస్తున్నారని,



6 గ్యారంటీలను అటకెక్కించి, 420 హామీలను నెరవేర్చకపోవడంతో కాంగ్రెస్ పార్టీ 420 పార్టీగా అవతరించిందని చెప్పుకొచ్చారు. రోడ్ల విస్తరణ పేరుతో హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రాత్రికి రాత్రి 46 మైసమ్మ గుళ్లను ధ్వంసం చేయడం కాంగ్రెస్ పార్టీకే చెందిందని, ఒకవైపు అభివృద్ధి అని చెబుతూ మరోవైపు అవినీతిని యదేచ్ఛగా కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి మునిసిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన టెండర్ల సమాచారాన్ని పారదర్శకంగా ఉంచకుండా అధికారుల అవినీతి ముసుగు చాటున సమాచారాన్ని బంధించి పెట్టడం కాంగ్రెస్ పార్టీ అవినీతి దర్పణానికి నిదర్శనమని అన్నారు. అక్రమ దందాలు అవినీతి వ్యవహారాలు అధికార దుర్వినియోగాలు చట్టవిరుద్ధమైన చర్యలతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టే ప్రయత్నం చేస్తోందని, అయినప్పటికీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను అవినీతి నుంచి విముక్తి చేసి, ప్రజలకు నిజమైన అభివృద్ధి అందించడమే తమ లక్ష్యమని, ఫిబ్రవరి 11 జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి బల్మూరి వనిత, సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, రావుల రాజేందర్, కోమళ్ల మహేష్, భాస్కర్ రెడ్డి, కాసిపేట శివాజీ, బల్మూరి అమరేందర్ రావు, కొండపర్తి సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకుంట మీ సేవ నిర్వహకుడిపై ఆర్‌డివోకు పిర్యాదు

**సూర్య - కథలాపూర్**



మండలంలోని చింతకుంట గ్రామంలోని మీ సేవ నిర్వాహకుడిపై అదే గ్రామానికి చెందిన సోమ ప్రవీణ్ కోరుట్ల ఆర్‌డివో జియకర్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు శనివారం తహసీల్దార్ వినోద్ కుమార్ తెలిపారు. మీ సేవ నిర్వాహకుడు ప్రభుత్వ ఉద్యోగం చేస్తు గ్రామంలో మీ సేవ కేంద్రంను నిర్వహించడం లేదని, దీంతో ధృవీకరణ పత్రాల కోసం విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ రవీందర్, జి పి వో సుధాకర్ లు గ్రామంలో విచారణ చేపట్టారు. నివేదికను ఆర్ డి వో కు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మీ సేవను రద్దు చేసి నిరుద్యోగులకు ఇవ్వాలని కోరారు.

# మహాశివరాత్రి జాతరకు 600 ప్రత్యేక బస్సులు

**- ఆర్టీసీ ఏర్పాట్లు పూర్తి**

**సూర్య కరీంనగర్**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈ నెల 15-02-2026న నిర్వహించబడే వేములవాడ జాతరకు ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 14-02-2026 నుంచి 16-02-2026 వరకు వివిధ ప్రాంతాల నుంచి వేములవాడకు మొత్తం 600 అదనపు బస్సులు నడపనున్నట్లు కరీంనగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ బి. రాజు తెలిపారు. రూట్ వారీగా కరీంనగర్-వేములవాడ 58 బస్సులు,కోరుట్ల-వేములవాడ 38 బస్సులు, మెట్పల్లి-వేములవాడ 69 బస్సులు,జేబీఎస్ (హైదరాబాద్)-వేములవాడ 49 బస్సులు,వేములవాడ-కొండగట్టు15 బస్సులు,వరంగల్-వేములవాడ131 బస్సులు,వేములవాడ-సిరిసిల్ల18 బస్సులు,నిర్మల్-వేములవాడ 85 బస్సులు,అర్మూర్-వేములవాడ 90 బస్సులు,నిజామాబాద్-వేములవాడ 22 బస్సులు, కామారెడ్డి-వేములవాడ 25 బస్సులు వివరాలు ఇలా ఉన్నాయి. వేములవాడకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేములవాడ బస్ స్టేషన్‌తో పాటు కట్ట కింద ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్ స్టేషన్‌లో అవసరమైన అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# నగర అభివృద్ధిలో బండి సంజయ్ పాత్ర లేదనడం హాస్యాస్పదం

## - బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు


**సూర్య కరీంనగర్**

కరీంనగర్ నగర అభివృద్ధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాత్ర లేదని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని బీజేపీ నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శనివారం భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా వచ్చినప్పటికీ 2020 వరకు పెద్దగా అభివృద్ధి పనులు జరగకపోవడానికి కారణాలు ఏమిటో ఎమ్మెల్యే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమార్ ఎంపీగా గెలిచిన తరువాతే కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీకి మొదటిసారిగా రూ.196 కోట్లు విడుదల చేసిందని, ఆయన చొరవతోనే అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.429 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటా విడుదలలో జాప్యం జరిగిందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల్లో నగరంలో జరిగిన పార్కులు, రోడ్లు, డ్రైనేజీలు, వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్‌లు వంటి అభివృద్ధి పనుల్లో బండి సంజయ్ కీలక పాత్ర ఉందని పేర్కొన్నారు. ప్రజలకు కనబడే అభివృద్ధి ఉన్నప్పటికీ తానే చేశానంటూ చెప్పడం విడ్డూరమని ఎమ్మెల్యేపై విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రయోజనాల కోసం అవాస్తవాలు ప్రచారం చేయవద్దని, అభివృద్ధి పనులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా కరీంనగర్ అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతోనే కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు బండారి వేణు కార్యకర్తలు పాల్గొన్నారు



# సారంగాపూర్ ఫారెస్టులో ఫోక్ సాంగ్ షూటింగ్ సందడి

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో సారంగాపూర్ మండలం ఫారెస్ట్‌లో శనివారం బొమ్మరిల్లు ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ వేణు, గంగాధర్ పర్యవేక్షణలో కడదాకా తోడుంటనే పాట చిత్రీకరణ డైరెక్టర్ రాజ్ నరేందర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న పాటకు హరిష్ పటేల్ కెమెరా, సోని వైష్ణవి, ఈశ్వర్ సాయి ప్రధాన తారగణంతో చిత్రీకరణ సాగింది. ఈ పాటను చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు, హేమారెడ్డి, శ్రీకాంత్, హరి ప్రసాద్, మానాల నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలి

## - ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల సొంతింటి కల సాకారం అయింది

## - త్వరలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని దానికి అనుగుణంగా అన్ని ప్రాంతాల్లో మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించిందని, ఇప్పటికే అనేకచోట్ల పనులను ప్రారంభించామని ఎమ్మెల్యే డాక్టర్ ఎం .సంజయ్ కుమార్ అన్నారు.శనివారం జగిత్యాల అర్బన్ మండల హాస్నాబాద్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి 10 లక్షల నిధులతో శంకుస్థాపన చేసి,గ్రామంలో వావిలాల మౌనిక మల్లేష్ కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళు ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పిసిసి కార్యదర్శి సాబీర్ తో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరూర్ క్యాంప్ లో 5 కోట్ల తో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం లో ఉందన్నారు. మహిళలకుఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ వారినీ అన్ని విధాల ఆదుకుంటున్నామన్నారు. ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, ప్రతి ఇంటికి ఉచితంగా



200 యూనిట్ల కరెంటు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, రేషన్ కార్డులు మంజూరు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అర్బన్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద హాస్నాబాద్ ను ఎంపిక చేసి ఇండ్లను మంజూరు చేయటం జరిగిందనీ తెలిపారు.హైదరాబాద్ లో పంచాయతీ రాజ్ కమిషనర్ సృజన ను కలిసి మహిళాసంఘాల డిజైన్ మార్చి గోదాం నిర్మాణం మాదిరిగా చేపట్టాలి అని కోరడం జరిగిందన్నారు. అవి నేడు రాష్ట్ర వ్యాప్తంగా అదే మోడల్ తో మంజూరు అయ్యాయి అని,గోదాం లను ఖాళీ సమయాల్లో శుభ కార్యక్రమాలకు ఉపయోగపడతాయి అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా మహిళా సంఘాల భవనాలు నిర్మాణాలు చేపట్టాలి అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం కానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమ్మ రాజవ్వ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎమ్మార్వో రామ్మోహన్, ఎంపి డి ఓ విజయ లక్ష్మి, డి ఈ మిలింద్, ఎం పి ఓ వాసవీ,మాజీ ఎ ఎం సి ఛైర్మెన్ కొలుగురి దామోదర్ రావు,జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి, కార్యదర్శి ప్రమోద్, మహిళ సంఘం సభ్యులు,వార్డు సభ్యులు,గ్రామ మండల నాయకులు, సర్పంచ్ లు,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని సాధిద్దాం... కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిద్దాం...

## - ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు

**సూర్య సిరిసిల్ల టౌన్**

కేటీఆర్ సిరిసిల్లలో 17 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా గెలుస్తున్నప్పటికీ సిరిసిల్లలో ఇంకా సమస్యలు ఎందుకు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు పిలుపు నిచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు మాజీ పార్లమెంట్ సభ్యులు విహెచ్ హనుమంత రావు, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ హాజరై



ప్రసంగించారు.కెసిఆర్ 8 లక్షల కోట్ల అప్పు చేసి పోయినప్పటికీ మొక్కవోని ధైర్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాలకు వెళ్లి పెట్టుబడులను తీసుకొస్తూ ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని ఎట్టెట్ల పైసలు వస్తాయో అదేవిధంగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.సిరిసిల్ల ఎమ్మెల్యేగా 17 సార్లు కేటీఆర్ గెలిచినప్పటికీ సమస్యలు ఎందుకు ఉన్నాయో ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు.అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన ప్రతిపక్షాలు ఫామ్ హౌస్‌లకే పరిమితం అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో సిరిసిల్ల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని,ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, కనుమనేని చక్రధర్ రెడ్డి, చొప్పదండి ప్రకాష్,నాగుల సత్యనారాయణ గౌడ్, ఆకునూరు బాలరాజు,మడుపు శ్రీదేవి పాల్గొన్నారు.

# లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీవితం... లక్ష్యం... కార్యక్రమం

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి మైనార్టీ జూనియర్ కళాశాలలో జీవితం.. లక్ష్యం.. అనే ఒక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస ఆచార్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థినీలకు. జీవితము, లక్ష్యం అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఆచార్య మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఒక మామూలు కుటుంబం వచ్చి గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి భారతదేశానికి రాష్ట్రపతిగా ఎదిగిన విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఒక మామూలు మనిషి మహా మనిషి ఎలా అవగలరు అనేదానికి అబ్దుల్ కలాం మనందరికీ నిదర్శనమని అన్నారు. ఈ లీడ్ ఇండియా ఫౌండేషన్ కలాం ఆశయాలకు



అనుగుణంగా ప్రొఫెసర్ ఎన్ బి సుదర్శన్ ఆచార్య నేషనల్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. వారి ఆధ్వర్యంలో విద్యార్థులలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలను మానసిక శక్తులను వెలికి తీసి వారంతట వారు ఎలా గొప్పవాళ్లు కావాలి అనేటువంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా ప్రస్తుతం పరీక్షలు రాయబోతున్న వారు చదివింది, విన్నది పరీక్ష గదిలో ఎలా గుర్తుకు తెచ్చుకొని వ్రాయాలి అనేటువంటి నైపుణ్యాన్ని విద్యార్థినిలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ ఆచార్య వివరించారు. భయము అనేది ఎలా ఉంటుంది భయపడితే. నాకు జరిగిన నష్టం ఏమిటి అనే విషయాన్ని విద్యార్థినిలకు వివరించి భయమనేది తను కల్పించుకున్న కల్పితం మాత్రమే కల్పితం దాన్ని ఎలా జయించిసమాజంలో విలువలతో ఎలా జీవించాలి అమ్మానాన్నలపట్ల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల పట్ల ఎలా నడుచుకోవాలి వంటి అనేక అంశాల పైన శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మి మేడం మాట్లాడుతూ ఈ కార్యక్రమం వలన మా విద్యార్థినీలలో పూర్తిగా భయం తొలగిపోయింది పరీక్షలు చాలా బాగా రాస్తారని నమ్మకం వచ్చింది (ఈ శిక్షణ కేవలం పరీక్షలకు మాత్రమే కాదుజీవన నైపుణ్యాలకు సంబంధించింది) అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# క్రీడల్లో సత్తా చాటిన రామజీపేట విద్యార్థినిలు

**సూర్య, రాయికల్**

సీఎం కప్ జగిత్యాల నియోజకవర్గ స్థాయి క్రీడల్లో రామాజీపేట విద్యార్థినిలు ప్రతిభ చాటారు. వీరి తో పాటు సీనియర్ షాట్ పుట్ విభాగంలో రాయికల్ మండల వ్యాయామ ఉపాధ్యాయులు. మొదటి స్థానం సిహెచ్ ప్రతాప్ రెడ్డి,రెండవ స్థానం పుర్రె రమేశ్ సాధించారు.వీరిని జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.



# మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

## - జగిత్యాల డిఎస్పి రఘు చందర్

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంలో మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పట్టణ ప్రజలు, నాయకులు సహకరించాలని జగిత్యాల డిఎస్పి రఘు చందర్ కోరారు. రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాజీ విగ్రహం నుండి బస్టాండ్ గాంధీ చౌక్ మీదుగా పోలీస్ కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి రఘుచందర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు చట్టానికి లోబడి కార్యక్రమాలు చేపట్టాలని,నాయకులు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్,రాయికల్ ఎస్సై సుధీర్ రావు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేషన్ సరుకుల పంపిణీకి గ్రామ సర్పంచ్ విన్నూత్నా ఆలోచన

**సూర్య గంగాధర**



రంగారావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వము అందిస్తున్న రేషన్ సరుకులు(సన్న బియ్యం) క్యూ లైన్ లో నిలబడలేక అవస్థలు పడుచున్న వికలాంగులు, వితంతువులు, వృద్ధుల కొరకు సర్పంచ్ దాసరి శంకరయ్య విన్నుత్నా ఆలోచన చేశారు. జనని ట్రస్టు ద్వారా ప్రత్యేకమైనటువంటి వాహనములో మొదటిసారి వారి ఇంటి వద్దకు చేర్చే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచి ద్యావ బహదూర్ రెడ్డి వార్డు సభ్యులు బండ అంజయ్య, బోనాల లావణ్య, న్యాతర్ లింగయ్య గాలి లక్ష్మి, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్, దుమాల అరుణ, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు

# రాష్ట్ర స్థాయి 'టెడ్ ఎడ్యుకాస్ట్'లో కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ


**సూర్య కొడిమ్యాల**



ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో కొడిమ్యాల ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని అడెల్లి అమూల్య ప్రతిభ కనబరిచింది. 'టెడ్ ఎడ్యుకాస్ట్' ఉపన్యాస పోటీలో జూనియర్ విభాగంలో పాల్గొని విశేష ప్రతిభను ప్రదర్శించింది.టైమ్ వినియోగం అంశంపై ప్రభావవంతమైన ప్రసంగం చేసిన అమూల్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై, విద్యా పరిశోధన శిక్షణ సంస్థ కన్వీనర్ మంగారెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంది. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తన ప్రతిభను ప్రదర్శించే అవకాశం లభించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి. లావణ్య విద్యార్థిని అమూల్యతో పాటు గైడ్ టీచర్ జి.వి. రమణను అభినందించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఓసీపీ-5 ను సందర్శించిన ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పద్మజ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-1 డివిజన్ లోని ఓసీపీ-5 ప్రాజెక్ట్ ను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పద్మజ, డీపీవో సుజాత, డిఏఓ జ్యోతి సందర్శించారు. ఆర్జీ-1 జీఎం దొనకొండ లలిత్ కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. రమేష్ లు వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రాజెక్ట్ యొక్క వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిజిఎం బానోతు కర్ణ, పొనుగోటి శ్రీనివాస్ (ఆఫీసియేటింగ్ మేనేజర్), సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల పేరుతో బీసీలను మభ్యపెట్టిన కాంగ్రెస్ పార్టీ

- తీవ్రంగా మండిపడ్డ బీసీ సంఘం నాయకులు - స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి

**సూర్య కరీంనగర్**

స్థానిక సంస్థలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్‌లోని బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, రిజర్వేషన్ల పేరుతో బీసీ వర్గాలను కాంగ్రెస్ పార్టీ నిరంతరం మోసం చేస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు రిజర్వేషన్లు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం అంటూ హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని వారు



ఆరోపించారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు సంజీవ్ లు మాట్లాడుతూ బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ వైఖరి మాటలకు చేతలకు పొంతన లేకుండా ఉందని అన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అదే బీసీలను పక్కన పెట్టడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని అన్నారు. ఇది నిర్లక్ష్యం కాదు, కావాలనే చేసిన మోసమని, బీసీ సమాజం ఈ విషయాన్ని గమనిస్తోందని హెచ్చరించారు. రిజర్వేషన్ల అమలు విషయంలో స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం, బీసీలకు చట్టపరమైన భద్రత కల్పించడంలో వైఫల్యం చెందడం కాంగ్రెస్ అసలు స్వభావాన్ని బయటపెడుతోందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో బీసీలకు న్యాయం జరగలేదని, వారి ఆశలు పూర్తిగా వంచించబడ్డాయని అన్నారు. ఇచ్చిన హామీలను తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఈ పురపాలక ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలంటే స్వతంత్ర బీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. బీసీల హక్కుల కోసం తమ పోరాటం ఆగదని అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టంగా ప్రకటించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ మరియు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్థ రహితం

- సీఎం హోదాలో అబద్దాలు మానుకోవాలి - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య జగిత్యాల**

బిఆర్ఎస్ నుండి బిజెపి నేతలు మామూళ్లు తీసుకుంటున్నారని బిజెపి బియర్ఎస్ పార్టీలది వీణావాణి బంధం అని పలు సభల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. బియర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జరిగిన పలు ఎన్నికల్లో బియర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పొత్తు పెట్టుకుని అధికారాన్ని అనుభవించాయని అలాంటప్పుడు ఏఏ పార్టీలు వీణా వాణి పార్టీలో తెలంగాణా ప్రజలు మరచిపోలేదని అన్నారు.రైతు సంక్షేమం కోసం ఇరవై ఒక లక్షల కోట్లు వెచ్చించామని రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేశామని చెప్పడం సిగ్గుచేటని ఈ విషయపై తెలంగాణా సర్వోన్నత న్యాయస్థానంలో ఒక రైతు ప్రజావ్యా జ్యం వేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు కేంద్రమే గిట్టుబాటు ధర ఇస్తుందని రైతులు పండించిన వరి పంటకు 500 రూపా యలు బోనస్ చెల్లిస్తామని పదిహేను వేలు రైతుబంధు అని బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేసింది చాలక అసత్యాలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం మూడు వేల కోట్ల రూపా యలలో మొదటి విడతగా 259 కోట్లు విడుదల చేస్తే బిజెపి అధ్యక్షులు తెలంగాణా రాష్ట్రానికి గాడిదగుడ్డు తెచ్చారని కేంద్ర మంత్రులను బండి గుండు అంటూ సంభోదించ డం తెలంగాణా ఎంపీలకు మోదీ ముందు నిలబడే ధైర్యం లేదని మోదీ దగ్గర వీళ్ల మొఖాలు చెల్లవని చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రాజకీయ నైతిక విలువ లకు అద్దం పడుతోందని అన్నారు. కోట్లాది



రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు నిర్మాణం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి విద్యార్థులకు బకాయి పడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ ఎందుకు చెల్లించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత విద్యకు ఇవ్వడం లేదని అందుకే విద్యార్థులు మద్యం సేవించి స్కూల్ వచ్చారని బెల్టు షాపులను కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలం అయినందువల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓటుకు నోటు కేసులో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రేవంత్ రెడ్డిని కాపాడితే ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ ను కాపాడడానికే టీవీ సీరియల్ లాగా విచారణ పేరిట సాగదీస్తున్నారని దుయ్యబట్టారు.

# పుర ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ కు చుక్కెదురు

- ప్రచారాన్ని అడ్డుకున్న బి ఫామ్ అందని అభ్యర్థి కోమలత - కారు ఎక్కి వెళ్ళిపోయిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పురపాలక సంఘం ఎన్నికలలో మాజీ శాసన సభ్యుడు సుంకే రవిశంకర్ కు చుక్కెదురు అయ్యింది. పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ శాసన సభ్యులు సుంకే రవి శంకర్ పట్టణంలోని ఆరో వార్డులో ప్రచారాన్ని నిర్వహించేందుకు వచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుండి ఇల్లు ఇల్లు తిరుగుతూ పాత వెదురుగట్ట దారి వరకు వచ్చా రు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు .అదే సమయంలో బి ఆర్ ఎస్





పార్టీ నుండి టికెట్ ఆశించి బీఫామ్ అందని అభ్యర్థి కల్లేపల్లి కోమలత అక్కడికి చేరుకొని సుంకే రవిశంకర్ ప్రచారాన్ని అడ్డుకు న్నారు. తమ వార్డులో ప్రచారం ఎలా చేస్తున్నా రని తమకు పార్టీ టికెట్టు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపిస్తూ ప్రచారాన్ని అడ్డుకు న్నారు. తమకు ఆలోచన లేకున్నా మాజీ ఎమ్మెల్యేని టికెట్ ఇస్తానని ఫోన్ చేసి మోసం చేశారని తెలిపారు. ఈ సంఘటనతో అక్కడ ఉన్న ప్రచారానికి వచ్చిన మహిళలందరూ ఒక్కసారి అయోమయానికి గురైనారు .తనకు టికెట్ ఇస్తానని మోసం చేశారని అక్కడ వారితో వాగ్వాదానికి దిగారు. మాట్లాడదమమ్మ దాని గు రించి తొందరెందుకు అని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్న మాటల పరంపర అలాగనే కొనసా గింది. చివరికి పరిస్థితి బాగాలేదని గమని ంచిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కారు ఎక్కి అక్కడి నుండి వెళ్లిపోయారు. అక్కడ ఉన్న కార్యక ర్తలతో ఆమె మాట్లాడుతూ కన్నీటి పర్యంతమ య్యారు. బి ఫాములు అందజేసిన రోజున కూడా కల్లేపల్లి కోమలత మహేష్ దంపతులు గంగాధర మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పురుగుల మందు డబ్బుతో వారు ఆందోళన చేపట్టారు .ప్రచారానికి వారు ఉన్న ఆరో వార్డుకు రావడంతో మళ్లీ ఎందుకు వచ్చావని వారు అడ్డుకున్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా సర్పంచ్ స్వరూప-నరేష్ చర్యలు చేపట్టారు...

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామంలో ముదిరాజ్ కాలనీలో ఎస్సీ కాలనీలో శనివారం తాగునీటి ఇబ్బందులు లేకుండా సర్పంచ్ స్వరూప-నరేష్ చర్యలు చేపట్టారు. మాట్లాడు తూ...రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకు ని, కాలనీలో ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకు ండా ఉండాలనే ఉద్దేశంతో తక్షణమే కొత్త మోటా ర్లు అమర్చినట్లు తెలిపారు.నిన్న జరిగిన గ్రామ సభ తీర్మానం మేరకు ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మడుపు తిరుపతి రెడ్డి , వార్డు సభ్యులు, కొమ్ము విద్య, చం దాల ప్రదీ పు ,ఎడ్ల స్వామి ,భైరి ప్రపూర్ణ, భూక్య రవి, బైడి హరిక ,గ్రామ పెద్దలు నాయకు లు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# షి టీమ్ సేవలపై విద్యార్థులకు అవగాహన

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో శనివారం జిల్లా షి టీమ్ ఆధ్వర్యంలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, షి టీమ్ సేవలపై అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థినులపై, స్త్రీలపై జరుగుతున్న అసాంఘిక సంఘటనలు ఏ విధంగా ఎదుర్కోవాలి, షి టీమ్ సహాయం ఏ విధంగా పొందాలి అని.వివరించడం జరిగిందన్నారు. యువతులు, మహిళలు, బాలికలు అకతాయిలు, మరే విధమైన వేధింపుల వల్ల ఇబ్బందులు గురైతే నిర్భయంగా షిటీమ్ ను సంప్రదించవచ్చాని తెలిపారు. ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. షి టీమ్కు సంబంధించిన వాట్సాప్ నెంబర్ 8712856425, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అని విద్యార్థులకు తెలిపారు. ఈ.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, కేజీబీవీ ఎస్ వనిత, షి టీమ్ సభ్యులు ప్రమీల, వీరయ్య, శ్రీనివాస్, ప్రియాంక, శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ సద్వినియోగం చేసుకోవాలి



**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ సర్వీస్ పాయింట్ ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మంతెన చంటి అన్నారు. ఈ సందర్భంగా సర్వీస్ పాయింట్ ని నరేడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యం లో సర్పంచ్ మంతెన చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంతెన చంటి మాట్లాడుతూ ఈ యొక్క సర్వీస్ పాయింట్ ద్వారా పెన్షన్ డబ్బులు, రైతులు డబ్బులను తీసుకోవడం, డబ్బులు వెయ్యడం చేయవచ్చు న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి, బేగంపేట ఉపసర్పంచ్ సందెల రేణుక కుమార స్వామి, వార్డు సభ్యులు కొత్తూరు వాణి, మోహన్, వివో సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో యువకుడి మృతి

- శోకసముద్రంలో కుటుంబీకులు
- నర్మాలలో విషాదఛాయలు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పిట్ల శ్రీనివాస్ (28) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు.గ్రామానికి చెందిన శ్రీనివాస్ కు నెల రోజుల క్రితం జ్వరం రావడంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకు వెళ్లారు. అక్కడ వైద్యం చేస్తుండగా ఫీట్స్ రావడంతో ఎల్లారెడ్డిపేటలో ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో చేర్పించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు ఊపిరితిత్తులు, బ్రెయిన్ కు ఇన్ఫెక్షన్ సోకిందని చెప్పడంతో అక్కడి నుండి కరీంనగర్ కు తరలించారు.వ్యాధి తగ్గక పోవడంతో అక్కడి నుండి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి వెంటిలేటర్ పై చికిత్స అందిం చారు. దాదాపు నెల రోజులుగా వైద్యులు ప్రయత్నం చేసిన ప్రయోజనం లేకుండా పోయింది. పరిస్థితి విషమించి శనివారం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో ఉదయం యువకుడు శ్రీనివాస్ మృతి చెందాడు. మృతుడికి భార్య హారిక, మూడు సంవత్సరాల కూతురు ఉన్నారు. అందరితో కలిసి మెలిసి ఆప్యాయంగా ఉండే శ్రీనివాస్ అనారోగ్యం తో మృతి చెందడంతో కుటుంబం లో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఎఫ్ ఎల్ ఎస్ పరీక్షకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

## - జిల్లా విద్యాశాఖాధికారి రాము

**సూర్య, రాయికల్**

పాఠశాల విద్యలో కీలక మార్పులకు శ్రీకారం చుడుతూ ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని మూడవ తరగతి విద్యార్థులకు "పునాది అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన అధ్యయనం" కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి రాము తెలిపారు. మండలంలోని మైతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్య ప్రమాణాలు పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు (మాతృభాష) లేదా ఆంగ్లం భాషలను ఎంతవరకు స్పష్టంగా చదవగలుగుతున్నారో గుర్తించడం, ప్రాథమిక గణిత ప్రక్రియలైన కూడికలు, తీసివేతలు, అంకెలపై అవగాహనను పరిశీలించడం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జాతీయ విద్యా



విధానం లో భాగంగా 'నిపుణ్ భారత్' లక్ష్యాలను విద్యార్థులు ఎంతవరకు చేరుకున్నారో, విద్యా ప్రమాణాలు ఏ మేరకు సాధించారో అంచనా వేయడం ఈ అధ్యయనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కేవలం మార్కుల కోసం కాకుండా, పిల్లలు నేర్చుకునే స్థాయిని తెలుసుకోవడానికి ఈ పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, ఉపాధ్యాయులు ముఖాముఖి సంభాషణల ద్వారా వారి సామర్థ్యాలను గమనించలన్నారు. ఈ పరీక్షకు సంబంధించి విద్యార్థుల సంసిద్ధతను పరిశీలించడానికి ప్రాథమిక స్థాయి పిల్లలు ఎటువంటి భయం లేకుండా ఈ సర్వేలో పాల్గొనేలా ప్రోత్సహించాలని అయన ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ అధ్యయనం ద్వారా వచ్చే ఫలితాల ఆధారంగా రాబోయే విద్యా సంవత్సరంలో బోధనా పద్ధతులలో అవసరమైన మార్పులు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ చిప్ప సత్యనారాయణ, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సామ రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు గుండేటి కల్పన, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కుడుకల రవీందర్ పాల్గొన్నారు.

## ఘనంగా అక్షర పాఠశాల వార్షికోత్సవ వేడుకలు,

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి లో అక్షర ఉన్నత పాఠశాలలో 20 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ ఆశిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, గ్రామ సర్పంచ్ సంగ రమేష్, ఉపసర్పంచ్ మెరుగు జానీ , ఎన్నారై దేవేందర్ రెడ్డి వన్నెల అంజనారెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడంలో అక్షర పాఠశాల కృషి ఎనలేనిది అని తెలిపారు, అనంతరం విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు పలువురుని ఆకట్టుకున్నాయి, అనంతరం పలు అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ మున్సిపల్ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా కటకం మృత్యుంజయం

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ స్టేట్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే కటక మృత్యుంజయం ను నియమిస్తూ, తెలంగాణ ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసిఅధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కటకం మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రతి ఇంటికి చేరవేస్తూ, రాష్ట్రంలోని ప్రతి మునిసిపాలిటీ, మునిసిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కటకం మృత్యుంజయం పేర్కొన్నారు.

## గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### - ఐసిడిఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం

**సూర్య - కథలాపూర్**



గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ హైమాది బేగం అన్నారు. శనివారం మండలంలోని సిరికొండ లో అంగాన్వాడి కేంద్రాలలో ఆరోగ్య లక్ష్మి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు అంగాన్వాడి కేంద్రాలకు వచ్చి ఒక పూట సంపూర్ణ భోజనం చేయాలని సూచించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు సర్పంచ్ ముదాం రవి , ఉప సర్పంచ్ చిత్మారి మల్లయ్య , రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జాజాల కిషన్ వార్డు సభ్యులు మమత, వసంత, లహరి ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం , ఎం ఎల్ హెచ్ పి, అంగన్వాడి టీచర్లు ప్రతిభ, సునంద, సోమలత, సువర్ణ, ఆయా లక్ష్మి ,ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## "ఒక్కసారిఆశీర్వదించి" అవకాశం ఇవ్వండి..

# "అభివృద్ధి" చేసి చూపిస్తా.. .

### - ప్రచారంలో దూసుకు వెళుతున్న 44వ డివిజన్ ఎఐఎఫ్‌బి అభ్యర్థి తుముల వజ్రమ్మ -జనార్ధన్

**సూర్య కరీంనగర్.**

"ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం"ఇవ్వండి "అభివృద్ధి" చేసి చూపిస్తా అని కరీంనగర్ నగర పాలక సంస్థ 44 వ డివిజన్ ఎఐఎఫ్‌బి అభ్యర్థి తుముల వజ్రమ్మ జనార్ధన్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా తుముల వజ్రమ్మ ప్రజలను ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ 44వ డివిజన్లో ఉన్న కాలనీలలో విద్యుత్తు డ్రైనేజీలు ప్రతి ఇంటికి మంచినీరు సౌకర్యం సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే డివిజన్‌ను మరింత అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్క ఓటరు సింహం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 44వ డివిజన్ అభ్యర్థి నైనా తనను (తుముల వజ్రమ్మ జనార్ధన్)ని గెలిపించాలని అభ్యర్థించారు.

## అల్ఫోర్స్ పాఠశాలలోExplore the Pride of India అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**

స్థానిక వావిలాలపల్లి అల్ఫోర్స్ ప్రైమరీ పాఠశాలలో Explore the Pride of India పేరుతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. విద్యార్థుల్లో దేశభక్తి, దేశ చరిత్రపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సృజనాత్మకంగా అమలు చేస్తూ తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సామాజిక అవగాహనతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తెలుసుకోవడం ద్వారా లక్ష్య సాధనకు ప్రేరణ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచులకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వాలి

### - ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు: గడ్డి గణేష్

**సూర్య - మానకొండూర్ :**



ఉపసర్పంచ్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం రూ. 5వేలు చెల్లించాలని మానకొండూర్ ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గడ్డి గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఫోరం అధ్యక్షుడు గడ్డి గణేష్ మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తో పాటు సమాన హోదా, ప్రత్యేక గది, ఎలాంటి పూచికత్తు లేకుండా రూ. 20 లక్షల వరకు బిజినెస్ లోను, 25 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి కోరారు. అంతకు ముందు తోటి ఉపసర్పంచ్ లతో కలిసి గడ్డి గణేష్ ఎంపీడీవో వి.వరలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ప్రధాన భీమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సీఐ సంజీవ్ ను మర్యాదపూర్వక కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి రాపాక ప్రవీణ్, వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు బత్తిని కుమార్ గౌడ్, బాకారపు రాములు, ఇడుమాల సంపత్, దాడి సతీష్, మేకల మహేందర్, పొలవేని శ్రీలత రాజేష్ ముదిరాజ్, కోండ్ర సాయిశ్రీ శేఖర్, ఆడెపు శ్రీలత రమేష్ పాల్గొన్నారు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ ల సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జిఎం సుంకర మధుసూదన్ కి సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్టీయూసీ) రీజనల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్, సెంట్రల్ సెక్రటరీ ఉడుత శంకర్ యాదవ్, బండ కిరణ్ రెడ్డి లు వినతి పత్రం అందచేశారు. శ్రీజ ప్రైవేట్ సెక్యూరిటీ ఫోర్స్ లో గత మూడు సంవత్సరాలుగా 71 మంది సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారని, కొత్త టెండర్ 59 మంది కి రావడం బాధాకరంగా ఉందని తెలిపారు. కావున యదావిధిగా 71 మందికి తీసుకోవాలని తెలిపారు.

## రొంపికుంట గ్రామాన్ని సందర్శించిన వైద్య కళాశాల విద్యార్థులు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారం కళాశాలలోని 2025(మొదటి సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) చేపట్టారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గ్రామ కుటుంబాలను సందర్శించారు. దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య సమాచారం, కుటుంబ ఆర్థిక స్థితిగతులు, ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించారు. కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సర్వే కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పర్యవేక్షించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డాక్టర్ మహేష్, డాక్టర్ లక్ష్మీప్రసన్న, పి.రవిందర్, టి. నాగరాజు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మా పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి పలువురి ఆర్థిక సాయం.

**సూర్య రామడుగు.**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన కొండ శ్రీనివాస్ వాటర్ ప్లాంట్ డ్రైవర్ గా పనిచేస్తుండేవాడు. కొన్ని రోజుల క్రితం ఆటో నడుపుతున్న గ్రామంలో ఫిట్స్ వచ్చి కింద పడడంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. దీంతో బ్రెయిన్ లో రక్తం గడ్డలు కట్టడంతో ఆస్పత్రిలో చేర్పించారు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి ఉప సర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ 5121 శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వచ్ఛంద సంస్థ 7600 రూపాయలను బాధితుడైన కొండ శ్రీనివాస్లకు అందించారు. ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరుశురాం గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ నేరెళ్ల అంజయ్య గౌడ్ లక్ష్మీ నరసింహా స్వామి స్వచ్ఛంద సంస్థ సభ్యులు నేచర్ యూత్ సభ్యులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# కాటన్ పరిశ్రమకు లబ్ధి చేకూర్చిన కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటాం

### -సిరిసిల్ల సైజింగ్ అసోసియేషన్ యాజమాన్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**

కనుమరుగై పోతున్న మా పరిశ్రమలకు ఉతం పోసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో అండగా నిలుస్తామని సిరిసిల్ల సైజింగ్ అసోసియేషన్ యాజమాన్యం సంయుక్తంగా మద్దతు ప్రకటించారు.సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల సైజింగ్ అసోసియేషన్, డైయింగ్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా సైజింగ్ అసోసియేషన్,డేయింగ్ అసోసియేషన్ అధ్యక్షులు గౌడ సురేష్,తాటిపాముల దామోదర్



మాట్లాడుతూ..గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ చీరల ఉత్పత్తిలో సైజింగ్,డయింగ్ సంబంధించినది వాడకపోవ డంతో తమ పరిశ్రమలు మూతపడే స్థాయికి వెళ్ళాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరా మహిళాశక్తికి ఆర్డర్ ఇవ్వగా తమ కోరిక మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి కాటన్ మిక్సింగ్ తో చీరలు ఉత్పత్తికి అనుమతి రావడం సంతోషంగా ఉందని అన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం మూతపడ్డ మా పరిశ్రమలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయని అన్నారు.అందుకే ఈ మున్సిపల్ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కనుమనేని చక్రధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి లో ఒక్క రోజు సమ్మె చేస్తే రూ.77 కోట్లు నష్టం వాటిల్లుతుంది

### -కొన్ని కార్మిక సంఘాలు తలపెట్టిన ఒకరోజు సమ్మెకు దూరంగా ఉండండి -సిఅండ్ఎండి, డైరెక్టర్ ల పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాం డ్లతో ఈ నెల 12 వ తేదీన దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒకరోజు సమ్మెకు సింగరేణి ఉద్యోగులు దూరంగా ఉండాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా కొరకు ఎటువంటి ఆటంకం కలుగ కుండా చర్యలను తీసుకోవాలని సిఅండ్ఎ ండి కృష్ణ భాస్కర్, డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారా యణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(పిడిపి), గౌతమ్ పోట్రు (పా), మోకాళ్ళ తిరుమల రావు(ఈఅండ్ఎం), కోల్ మూమెంట్ ఈడి బదావత్ వెంకన్న జాదవ్ లు సూచించారు. కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఈ నెల 12వ తేదీన ఒకరోజు సమ్మెకు పిలుపు నిస్తూ సింగరేణి కార్మికులు కూడా దీనిలో పాల్గొ నాలని పిలుపునిచ్చాయని, కానీ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించి నవి కావని, సింగరేణి యాజమాన్యం తీర్చగలిగినవి కూడా కావని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరిం చుకునే అవకాశం కలదు అని తెలిపా రు. ఇప్పటికే వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరం లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు లలో కొంత వెనుకబడి ఉన్నామని, ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి కూడా ఎంతో తోడ్పాటు అందిస్తుందని అదే విధముగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి మనం నిర్దేశించిన ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనం ఒక్క రోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.77 కోట్లు ఉంటుందని, అలాగే కార్మికులు సుమారు రూ.12 కోట్ల వేతనాలు కోల్పోతారని, ఒక రోజు ఉత్పత్తి నష్టం 2.20 లక్షల టన్నులని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2024-25 లో 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 65.27 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిగింది. లాభాల బోనస్, పిఎల్ఆర్, బోనస్ ఉద్యోగులకు చెల్లించడం జరుగు తున్నదన్నారు. వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలు చేయడం జరుగుతుం దన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు సుమారు 49 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 23 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్య సాధనకై ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రెండు నెలలు ప్రతి రోజు శ్రమించాల్సి ఉందని తెలిపారు. కావున ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరయి 2025-26 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# “ఒక్కసారిఆశీర్వదించి” అవకాశం ఇవ్వండి.. “అభివృద్ధి” చేసి చూపిస్తా.. .

### - ప్రచారంలో దూసుకు వెళుతున్న 19వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

“ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం”ఇవ్వండి “అభివృద్ధి” చేసి చూపిస్తా అని కరీంనగర్ నగర పాలక సంస్థ 19వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా లావణ్య ప్రజలను ఓటర్లను ఉద్దేశించిమాట్లాడుతూ 19వ డివిజన్లో ఉన్న కాలనీలలో విద్యుత్తు డ్రైనేజీలు ప్రతి ఇంటికి మంచినీరు సౌకర్యం సీసీ రోడ్లు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాకు ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే డివిజన్ ను మరింత అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రతిరోజు 19వ డివిజన్లో మహిళలు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తూ ఏసీ ఎయిర్ కండిషనర్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నారు.. ప్రతిరోజు ఉదయం నుం డి సాయంత్రం వరకు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గెలిచిన వెంట నే డివిజన్లోని సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ముందుంటా నని హామీ ఇచ్చారు. కాలనీలోని సమ స్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజు ఉదయం ప్రజల వద్దకే పాలన కార్యక్ర మం చేపడతానని హామీ ఇచ్చారు. ఇందుకు ప్రతి ఒక్క ఓటరు ఏసి ఎయిర్ కండిషనర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని 19వ డివిజన్ అభ్యర్థి నైనా తనను (కాసిడి లావణ్య రాజశేఖర్ రెడ్డి)ని గెలిపించాలని అభ్యర్థించారు.






# మొబైల్ ఫోన్ పోతే... సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

### -రామగిరి ఎస్.ఐ టి.శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**




మొబైల్ ఫోన్ పోతే...సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని రామగిరి ఎస్.ఐ టి.శ్రీనివాస్ తెలిపారు. ఎస్.ఐ టి.శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం రామ గిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెంటినరీకాలనీ కి చెందిన గట్ల సంపత్ రెడ్డి, బేగంపేట గ్రామానికి చెందిన గాజుల శైలజ, లక్కేపూర్ గ్రామానికి చెందిన ఈసంపల్లి సురేష్ లు మొబైల్ ఫోన్ లు పోయాయని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారని, వారి యొక్క మొబైల్ ఫోన్ లు సిఈఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే బాధితులను పిలిచి పోలీస్ స్టేషన్ లో మొబైల్ ఫోన్ లను అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టు కున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సీఈఐఆర్ ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందజేయగలరని ఎస్సై టి.శ్రీనివాస్ తెలిపారు.

## గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని చందన పూర్ సర్పంచ్ కొండ మంజుల - శ్రీనివాస్ అన్నారు. రామగిరి మండలం చందనపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో పలు అభివృద్ధి పై పలు చర్చించారు. ఈ కార్యక్రమం లో మండల ఏఈఓ మౌనిక, టూ టౌన్ ఎస్.ఐ హైమదుల్లా, జీపీవో నరేందర్, మండల శోభారాణి, ఏఎన్ఎం అనూష, పంచాయతీ సెక్రటరీ సునీల్, ఉప సర్పంచ్ రజితరాంచందర్, వార్డు సభ్యులు గిరి సౌదర్య, బోగే రాజు, కుమ్మరి స్వామి, దాసరి మమత, రామగిరి వెంకటేష్, తబుసాము, కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుప పైపుల దొంగలు అరెస్ట్..

### - నలుగురిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు

**సూర్య గంభీరావుపేట**



కాళేశ్వరం 9వ ప్యాకేజీకి సంబంధించిన ఎమ్ ఆర్ కె ఆర్ కంపెనీ కి చెందిన ఇనుప పైపులను దొంగలించిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి.అనిల్ కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామ శివారులోని బట్టల చెరువు ప్రాంతంలో.. కాళేశ్వరం 9వ ప్యాకేజీ కి సంబంధించిన కెనాల్ కాంట్రాక్టర్ ఏం ఆర్ కే ఆర్ కంపెనీ కి చెందిన ఇనుప పైపులను గ్యాస్ కట్టర్ తో కట్ చేసి ముక్కలుగా చేసి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలానికి చెందిన హమీద్ కి అమ్మిన కామారెడ్డి మాచారెడ్డి కర్ణాటక ముస్తఫా నగర్ కు చెందిన నలుగురు వ్యక్తులు.బాబు, షేక్ ఇంతియాజ్, హమీద్, దేవయ్య లను పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని ఎస్ ఐ తెలి పారు. ఇనుప పైపుల దొంగతనం కేసు చేదించిన కానిస్టేబుల్లు శ్రీనాథ్, బాల శ్రీనివాస్, నరేందర్ లను ఎస్ఐ అనిల్ కుమార్ అభినందించారు.

## నేచర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో శనివారం నేచర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ కరీంనగర్ వారి ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున వచ్చి కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోగులకు అవసరం అయినా మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవల్లి వనజ నరేందర్ రెడ్డిఉపసర్పంచ్ బుర్ర నరేష్ గౌడ్ వివిధ కుల సంఘాల నాయకులు పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.